
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 22 ఏప్రిల్ 2023



రంజాన్ ప్రార్థన ఏర్పాట్లు పరిశీలన



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని లింగగిరి రోడ్డులో ఈద్గా వద్ద రంజాన్ ప్రార్థన ఏర్పాట్లను ఈద్గా కమిటీ చైర్మెన్ ఎం.నజీరుద్దీన్‌తో కలిసి మైనార్టీ నాయకులు వివిధ పార్టీల నాయకులు శుక్రవారం పరిశీలించారు.అక్కడ వాహనాల పార్కింగ్ ప్రదేశాలను, ఇతర సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.రంజాన్ నమాజ్‌కు ఆటంకం కలగకుండా మున్సిపల్ అధికారులందరూ సహకారం అందించారన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్య క్షుడు ఎండి అబ్దుల్‌రహీం, షేక్ మన్సూర్‌అలీ,సయ్యద్‌నాగుల్‌మీరా, ఎస్‌కె. సైదా, జానీపాషా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.అలీ తదితరులు పాల్గొన్నారు

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	40.5	24.4
సూర్యాపేట	39.5	30.8
యాదాద్రిభువనగిరి	39.8	28.2

నేడు ఈద్ ఉల్ ఫితర్

- ముగిసిన ఉపవాస దీక్షలు
- ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

నవతెలంగాణ-సూర్యాపేట

శుభప్రద, పుణ్యఫలాల పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల ఉపవాస దీక్షలు నేటితో ముగియనున్నాయి.శుక్రవారం నెలవంక కనిపించడంతో ముస్లిములు తమ ఉపవాసదీక్షలను విరమించారు.నెల రోజుల ఉపవాసదీక్షలు, నమాజులు, తరావి నమాజులతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.శనివారం జిల్లావ్యాప్తంగా ముస్లిములు ఈద్‌ఉల్ ఫితర్ (రంజాన్) ను ఘనంగా జరుపుకోనున్నారు.ప్రత్యేక నమాజుల కోసం జిల్లాలోని 250 మజీదులో 70 ఈద్గాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు.

తక్బీర్ పఠించాలి

ఈదు నమాజ్ కోసం ఈద్గాకు వెళ్లేటప్పుడు అల్లాహు అక్బర్- అల్లాహు అక్బర్,లాయి లాహా ఇల్లల్లాహు వల్లాహు, వల్లాహు అక్బర్- అల్లాహు అక్బర్ వల్లీల్లా హిల్ హాందు అని తక్బీర్ ను తప్పసరిగా పఠించాలి.అంతేకాక ఈద్గాకు వెళ్లేటప్పుడు ఒక దారిన వెళ్లి వచ్చేటప్పుడు మరో దారిలో రావడం ఉత్తమం.అది కూడా కాలినడకన వెళ్లి రావడం అధిక పుణ్యం లభిస్తుంది.పురుషులతో పాటు పిల్లలు ఈద్గాకు వెళ్ళి ఈద్ నమాజ్‌లో పాల్గొనడం సున్న తని మతపెద్దలు పేర్కొంటున్నారు.

ఈదుల్ఫితర్ నమాజ్ ప్రత్యేకం

మిగతా రోజుల కంటే ఈదుల్ ఫితర్ నమాజ్ ప్రత్యేక సమయంలో చేస్తారు.సూర్యుడు ఉదయించిన రెండు,మూడు గంటల తర్వాత నమాజును ప్రారంభిస్తారు.ఈదుల్ఫితర్ నమాజ్‌కు ముందుగానీ, తర్వాతగానీ ఎలాంటి సున్నత్ నమాజులు చేయరాదు.ఇమాం ఈదు ఉల్ ఫీతర్ నియమాలు వివరిస్తారు.నమాజు అనంతరం ఖుదుబా పఠిస్తారు.

పాటించాల్సిన నియమాలు

ఫిత్రా దానం నమాజ్ కంటే ముందే చెల్లించాలి.అనంతరం ఈద్గాకు వెళ్లాలి.పండగ రోజు కొత్త బట్టలు లేదా ఉన్నవాటిలో మంచి దుస్తులు ధరించాలి.నమాజ్ కంటే ముందు ఏదైనా షీరు?ర్మా (సేమ్యా) లేదా తీపి పదార్థం తిని బయల్దేరడం మహమ్మద్ ప్రవక్త (స.అ.స) సంప్రదాయంగా వస్తుంది.నమాజ్ కంటే ముందే ఈద్గాకు చేరుకోవాలని నమాజ్ కోసం అజాన్,అఖమతు చెప్పనవసరం లేదు.పండగ నమాజ్‌కు వెళ్లలేని వారు వృద్ధులు కూడా ఏదేని కారణం చేత ఈద్గాకు వెళ్లకపోయినా వారు ఒంటరిగానే రెండు రకాతుల నమాజు చేసుకోవాలి. ఒకవేళ వర్షం కురిసినట్టయితే మజీదులలో నమాజ్ చేయొచ్చు.పండుగ రోజు ఉపవాసం(రోజా) నిషిద్ధమని మతపెద్దలు పేర్కొంటున్నారు



.నమాజు పూర్తయిన తర్వాత పరస్పరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం అనవాయితీగా వస్తుంది.

ప్రవక్త సూచనలు

విజ్ఞాన అన్వేషణలో ఎంత దూరమైనా వెళ్లండి భూమి చివరికైనా వెళ్ళండి కానీ జ్ఞానాన్ని ఆర్జించిండని ప్రవక్త చెప్పడం జరిగింది. మీరు చెడును చూస్తే చేతితో ఆపండి అదికాకపోతే నోటితో ఆపండి అది వీలు కాకపోతే మనస్సులోనే అసహ్యించుకోవాలని ప్రవక్త సూచిస్తున్నారు. అదే విధంగా ఈర్ష్యకు దూరంగా ఉండాలని నిప్పు కట్టెలను కాల్చినట్లు ఈర్ష్యా సత్కార్యాలను భస్మీపటలం చేస్తుందని పేర్కొన్నారు. హింసా దౌర్జన్యాలు పరిష్కార మార్గాలు కానే కావని ప్రగతికి మన ఉనికికి ప్రమాదాలని హెచ్చరించారు. మంచికి దైవభక్తికి సంబంధించిన పనుల్లో అందరితో సహకరించాలని పాప కార్యాల్లో అత్యాచారాల్లో సహకరించవద్దని సూచించారు.

జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

రంజాన్‌కు జిల్లాలోని పలుచోట్ల మజీద్లు ఈద్గాలు అలంకరించారు.జిల్లాలో దాదాపుగా 200కు పైగా మసీదులు ఉన్నాయి.అదే విధంగా ఈద్గాలు కూడా 70 కు పైగా ఉంటాయి.ముస్లిములు పండుగను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు .ప్రార్థనల్లో ముస్లిములుపెద్ద ఎత్తున పాల్గొనున్నారు.ఇందుకుగాను ప్రత్యేక ఏర్పాట్లను కమిటీ వారు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా ప్రభుత్వపరంగా అన్ని ఈద్గాలలో షామియానాలు నీటి వసతి లాంటి పలు ఏర్పాట్లను చేస్తున్నారు.ప్రధానంగా ఖమ్మం క్రాస్‌రోడ్‌లో గల ఈద్గా వద్ద విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంజూరు చేసిన రూ.60 లక్షల నిధులతో ఈద్గాలో నమాజ్ చేసుకునే ప్రాంతాన్ని మొత్తం సిమెంట్తో ఫ్లాట్ ప్లాట్‌ఫాం నిర్మించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఫ్లాట్‌ఫాం నిర్మాణం జరగడంతో ముస్లిములకు నమాజ్ సమయంలో ఎదురయ్యే సమస్యలు తొలగనున్నాయి.ఇదిగాక పురపాలక సంఘం వారు ఆధ్వర్యంలో షామియానాలు కుర్చీలు నీటి వసతి తదితర ఏర్పాట్లను చేస్తున్నారు.ఈద్గా అన్ని హంగులతో ముస్తాబు అవుతుంది. అదే విధంగా జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో జనగామ క్రాస్ రోడ్డు నుండి ఈద్గా వరకు పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు.నేటి ఈదుల్ ఫితర్ పండుగ నమాజ్‌కు ఈద్గా వద్దకు మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు అన్ని పార్టీలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.ఈసందర్భంగా ముస్లిం సోదరులతో ఒకరిరొకరు ఆలింగం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

రంజాన్ పవిత్ర మాసం.. అక్తర్ మౌలానా.

రంజాన్ పవిత్ర మాసం అని ఉపవాస దీక్షలు చేపట్టడం వల్ల ఆరోగ్యంగా ఉంటుంది.ఎంతో పుణ్యం లభిస్తుంది.మానసిక ప్రశాంతత కలుగుతుంది. ప్రార్థన ద్వారా ఏకాగ్రత పెరుగుతుంది.పండుగ పవిత్రత తెలుస్తుంది.భక్తిభావం అందడంతో పాటు నిష్ఠగా దీక్షలు చేస్తే కోరికలు నెరవేరుతాయి.300 రోజుల పాటు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల పాపాలు ప్రక్షాళన కావడంతో పాటు నీతి నిజాయతీతో కూడిన జీవితాన్ని గడుపుతారు.అల్లా కూడా రంజాన్ మాసంలో భక్తులు కోరిన కోరికలను నెరవేరుస్తారు.ఎంతో పవిత్రతో కూడిన మాసం శుక్రవారంతో ముగిసింది.శనివారం జరిగే రంజాన్ పండుగ సందర్భంగా జనగాం క్రాస్‌రోడ్డు వద్ద గల ఈద్గాలో జరిగే ఈద్‌ఉల్ ఫితర్ నమాజ్‌లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య
- జిల్లా అధ్యక్ష, ప్రధాకార్యదర్శులుగా దాసరిపాండు, కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-భువనగిరి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఘనంగా వారం రోజుల పాటు కార్మికులు ఉత్సవాలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా కమిటి సమావేశం దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పనికోసం పోరాడి కార్మికులు రక్తతర్పనం గావించి పని గంటలు సాధించిన మే1ని ఘనంగా నిర్వహించాలన్నారు. మోడి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేశాడన్నారు. ,కార్పొరేట్‌లకు ఉపయోగపడే చట్టాలు తీసుకువచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చాడని విమర్శించారు.ప్రతి చోట 12 గంటలు కార్మికుడు కష్టపడుతున్నాడన్నారు. అయిన కార్మికుని కుటుంబం గడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుని కనీస రోజు వేతనం రూ.178 రూపాయలు గా కేంద్ర నిర్ణయించడాన్ని బట్టి చూస్తే బీజేపీ ప్రభుత్వం ఎవరి వైపు ఆలోచిస్తుందో అర్థం చేసుకోవచ్చున్నారు.

సీఐటీయూ నూతన జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక

నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా దాసరి పాండు, కల్లూరి మల్లేశం శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఎన్నుకున్నారు.ఇప్పటి వరకు జిల్లా కార్యదర్శిగా పని చేసిన కోమటిరెడ్డి చంద్రారెడ్డి క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించినందున జిల్లా కార్యదర్శితో పాటు అన్ని బాధ్యతల నుండి తగ్గిస్తూ జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షునిగా ఉన్న కల్లూరి మల్లేశంను జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షునిగా ఉన్న దాసరి పాండును జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వీరయ్య తెలిపారు.

చేనేత కార్మికుల శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ- చౌటుప్పల్‌రూరల్

మండలంలోని ఎల్లంబావి గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన చేనేత కార్మిక శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీ కేంద్రాన్ని సందర్శించి గ్రామ సర్పంచ్ ని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం చేయూతనందిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో నర్సరీ కేంద్రాలపై గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. చేనేత కార్మికుల శిక్షణ కేంద్రాన్ని బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, ఆర్ఐ సుధాకర్ రావు, గ్రామ సర్పంచ్ గుర్రం కొండయ్య, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిపనుల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని బక్కమంతులగూడెం , చౌటపల్లి,మఠంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో హరితహారం, నర్సరీల ఉపపాధి హామీ పనులను శుక్రవారం ఏపీడీ డాక్టర్ పి.పెంటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదవ విడత హరితహారంలో మొక్కల సంరక్షణకు వేసవిలో గ్రామ పంచాయతీలు,ఉపాధిహామీసిబ్బంది అను క్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు.మొక్కలపెంపకంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.నర్సరీలలో మొక్కలసూచికబోర్డులు లేవన్నారు.పంచాయతీ కార్యదర్శులు,క్షేత్రసహాయకులు అలసత్వం వీడాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.వీరివెంట ఎంపీడీఓ జానకి రాములు,ఏపీఓ ఉమా, సీఈ సందీప్, టీఏలు మల్సూర్, బుంగయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు.



గుండె పునర్నిర్మాణంపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో శుక్రవారం శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో గుండె పుననిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ కోటాచలం మాట్లాడారు.ప్రతిఒక్కరూ సీపీఆర్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాన్ని కాపాడవచ్చన్నారు.డాక్టర్ నాగరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి రవికుమార్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, తహసీల్దార్ రమణారెడ్డి,ఎంపీడీఓ ఉమేష్ చారి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, డాక్టర్ మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చునాయక్, ఖైరున్నిసీబేగం, బత్తుల శ్రీనివాస్, సర్పంచులు, ఆరోగ్య సిబ్బంది,ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు,ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు



నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని ఎస్సారెస్పీ కాలుకు ఇరువైపులా మొక్కల పెంపకం కోసం జిల్లా అటవీ అధికారి సతీష్, గ్రామీణఅభివృద్ధి అధికారి కిరణ్‌కుమార్, జిల్లా ఇరిగేషన్ అధికారి ప్రేమ్‌చంద్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగేషన్ ఎస్సారెస్పీ కాలువకు ఇరువైపులా కేటాయించిన భూములలో హరితహారం సంబంధించిన మొక్కలు నాటాలన్నారు.ముందస్తుగా ఏ మొక్కలు నాటాలనే పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.దీనిలో భాగంగా గ్రామపంచాయతీ బ్రిడ్జి దగ్గర పరిశీలిస్తున్నామన్నారు. స్థల పరిశీలన, హద్దుల కోసం ఇరిగేషన్ అధికారులు డీఈఈ పిచ్చయ్య,ఏఈఈ హరిస్వరూప్ ద్వారా జిల్లా అధికారులకు కొలతల ద్వారా భూమి హద్దులు చూపించారన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, మండల ఉపాధి సిబ్బంది,ఏపీఓ ఉపేందర్, ఈసీ నగేష్, గ్రామకార్యదర్శి నాగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ దీపిక పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- ప్రజల మధ్య విద్వేషాలతో రాజకీయ లబ్ది
- ప్రజలకు చైతన్యం కల్పించాల్సిన ఆవశ్యకత కమ్యూనిస్టులదే
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో చాతుర్వర్ణ వ్యవస్థను తీసుకొచ్చి దేశాన్ని తిరోగమనం వైపు నడిపే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ముందుకెళ్తున్నదని, బీజేపీ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని, కమ్యూనిస్టులుగా ప్రజలకు చైతన్యం కల్పించాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ మిర్యాలగూడ మండల జనరల్ బాడీ సమావేశం మండలంలోని యాద్గర్‌పల్లి గ్రామంలో ఎస్ఎన్ డీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బీజేపీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతుల సమస్యలను గాలికొదిలేసి ప్రజల మధ్య విద్వేషాలను, మత, కుల ఘర్షణలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందుతున్నదన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలనే ఎత్తుగడతో ముందుకు సాగుతున్న తీరును వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ పాగా వేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. దీన్ని ప్రజాస్వామిక వాదులందరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గతంలోనే భారత రాజ్యాంగం చెత్త అని గోల్వాల్కర్ అనగా, మనుస్మృతి ఉండగా రాజ్యాంగం గురించి చర్చే అవసరం లేదని సంఘ్ పరివార్ చెప్పిన విషయాలను ప్రస్తావించారు. ఇప్పుడు వారే రాజ్యాంగంపై కపట ప్రేమను చూపుతున్నారని విమర్శించారు. రోజువారీగా ప్రజలు చేసే ప్రతిపనిలోనూ, రాజకీయాల్లోనూ బీజేపీ తన విద్వేషాలతో కూడిన భావజాలాన్ని ఎక్కిస్తున్న తీరును విమర్శించారు. చివరకు చిన్నపిల్లల మెదళ్లల్లోనూ విషభావజాలాన్ని ఎక్కిస్తున్న తీరుపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై నేరుగా కాకుండా ఒక్కో వ్యవస్థను నిర్వీర్యం చేసుకుంటూ మోడీ సర్కారు ముందుకెళ్తున్నదని విమర్శించారు. దేశంలో లౌకిక విలువలు, ఆర్థిక స్వాలంబన, సామాజిక న్యాయం, ఫెడరల్ వ్యవస్థలపై దాడి తీవ్రమైందనీ, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. బీజేపీని కట్టడి చేయకపోతే దేశంలో ప్రశ్నించే గళాలను మరింత అణచివేసే అవకాశముంటుందని హెచ్చరించారు. దేశాన్ని రక్షించుకునేందుకు బీజేపీని పాతరేయాలన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకంకావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, సీతారాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చౌగాని సైదమ్మ, కందుకూరు రమేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, గోవిందరెడ్డి, రామకృష్ణ, పొదిల్లా శ్రీను, మట్టపల్లి వెంకటేశ్వర్లు బాబూనాయక్, వెంకన్న, బొగ్గారాపు శ్రీనివాస్, మంగ తదితరులు పాల్గొన్నారు.



29న ధర్నాను జయప్రదం చేయండి

- పోస్టర్ ఆవిష్కరణలో తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

హమాలి కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల వలే సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 29 న హైదరాబాద్‌లోని రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందూ జరిగే ఒక్క రోజు ధర్నాలో హామాలీలు అందరు పాల్గొనాలని ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. హామాలీలకు 50 కేజీలకు మించిన బరువును నిషేధించాలని, పని గంటలు, పని భద్రత, గుర్తింపు కార్డులు, పని భద్రత, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, పెన్షన్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని, ఐకెపి హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని ప్రమాద భీమా , ఆరోగ్య భీమా, ప్రభుత్వ గోదాం లో పని చేసే హమాలీలను 4వ తరగతి ఉద్యోగులు గా గుర్తించాలని ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించాలనిడిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఎఫ్సీఐ బేవరేజెస్, ఎలక్ట్రిసిటీ స్టోర్ మార్కెట్లు, సివిల్ సప్లై గోదాములలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి సాగర్ల యాదయ్య, ఉపాధ్యక్షులు నకెరికంటి సుందరయ్య, ఔరేశ మారయ్య వివిధ సంఘాల నాయకులు కాడింగ్ ఆంజనేయులు, బొమ్మ కంటి నాగరాజు, కాడింగ్ యాదయ్య, పులికరం నగేష్, గుంటికాడి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



నవతెలంగాణ -ఆలేరుటౌన్

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సీఐ యాదగిరి అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం బస్టాండ్ ఆవరణలో రాచకొండ కమిషనరేట్ ఆదేశాలతో ఎస్సైలు లక్ష్మీనారాయణ ,శ్రీనివాస్ లతో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు, గుండాల, ఆత్మకూర్ ,మోత్కూర్, రాజపేట, తుర్కపల్లి మండలాల పరిధిలో వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టామన్నారు. వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని బండ్లకు జరిమానాలు విధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వేదవ్యాసు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలి

- జెడ్పీ సీఈఓ సురేష్



నవతెలంగాణ-నేరేడుచర్ల

వేసవి కాలం కావడంతో నాటిన మొక్కలు ఎండిపోకుండా నీరుపోసి సంరక్షించాలని జెడ్పీసీఈఓ సురేష్ సూచించారు.శుక్రవారం మండలంలోని చిల్లేపల్లి గ్రామ పంచాయతీలో గ్రీన్ డే సందర్భంగా గ్రామపంచాయతీ పనులను పరిశీలించారు.చింతకుంట్ల అవెన్యూప్లాంటేషన్ మొక్కలకు నీరు పోసిన అనంతరం బోడల్‌దిన్న గ్రామనర్సరీ, శ్మశానవాటికను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో నీటిఎద్దడికి మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా నీరు పోసి వాటిని రక్షించాలని, మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాలలో నిరంతరం నీటి సరఫరా చేయాలని, అసంపూర్తిగా ఉన్నటువంటి భగీరథ పనులను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ రికార్డులను పరిశీలించారు.రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్‌అభివృద్ధి అధికారి పి.శంకరయ్య మండల పంచాయతీ అధికారి ఇ.విజయకుమారి, పర్యవేక్షకులు ఆర్.విజయనిర్మల, ఏపీఓ శేఖర్, ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ ఆజీమ్,పంచాయతీ కార్యదర్శి సీహెచ్.రమేష్ ,ఆర్.వర్యపాల్గొన్నారు.

ఎండలో పనిచేసినా కూలి రూ.150 లోపే

- ఉపాధి కూలీల శ్రమకు దక్కని ఫలితం
- పనిచేసే చోట సౌకర్యాలు కరువు
- రోజురోజుకు తగ్గుతున్న కూలీల సంఖ్య

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఉపాధి హామీ కూలీలకు శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదు. మండుటెండలో కష్ట పడుతున్న కూలీలకు రోజు కూలి సగం కూడా పడడం లేదు. కూలీలు కంపచెట్లు తొలగిస్తే ఒక్కొక్కరికి 250 గిట్టుబాటు ధర అవుతుంది కానీ 150 రూపాయల లోపే బిల్లు వస్తుంది. గతంలో వేసవికాలం వచ్చిందంటే వేసవి ఆవలెన్సు ఉండేటివి కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వాటిని కూడా నిలిపివేసింది. పనిచేసే చోట సౌకర్యాలు కల్పించడం లేదు. ఎండ అధికంగా ఉండడంతో కూలీలు పనికి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ఆలేరు మండలంలోని 6601 మందికి జాబ్ కార్డులు ఉండగా గతంలో 13234 మంది కూలీలు పని చేసేవారు కానీ 4 610 మంది కూలీలు హాజరవుతున్నారు.

రూ.120 నుండి 150 పడుతుంది

ఉపాధి పనిలో కొలతల ప్రకారం కూలీలకు రేట్లు కేటాయిస్తున్నారు. మండుటెండలో కష్టపడుతున్న కూలీలకు గిట్టుబాటు ధర రావడం లేదు. రోజు 120 రూపాయల నుండి 150 రూపాయలు దాటడం లేదని వాపోతున్నారు. గతంలో వేసవి అలవెన్స్ లో భాగంగా రోజు వేతనానికి అదనంగా ఫిబ్రవరి నెలలో 20 రూపాయలు మార్చి ఏప్రిల్ మే నెల లో 30 రూపాయలు జూన్ నెలలో 20 రూపాయలు కలిపి చెల్లించేవారు గడ్డపారలకు ,పారలకు మొనలు పెట్టించుకోవడానికి ప్రభుత్వమే డబ్బులు చెల్లించేది. ప్రస్తుతం ఇలాంటి అలవెన్స్ తొలగించారు. దీంతో కూలీలు ఎండలకు పని చేయాలంటే జంకు తున్నారు.

ఇప్పుడు జరుగుతున్న పనులు

ఉపాధి హామీ పనిలో భాగంగా మట్టి రోడ్డు పోయడం నీటి గుంటలు తీయడం నర్సరీల పెంపకం రైతుల పొలాల్లో మట్టి పోయడం కంప చెట్లను తొలగించడం లాంటి పనులు కూలీలు



చేస్తున్నారు. వాటిలో మట్టి గుంటలు తీయడానికి ఒక రేటు కంపచెట్లు తొలగించడానికి ఒక రేటు ఇస్తున్నారు.

వసతులు కరువు

ఉపాధి హామీ పనులు చేసే ప్రాంతాల్లో కూలీలు సేద తీరడానికి టెంట్లు ఏర్పాటు చేయాలి. తాగునీటి సౌకర్యం కల్పించాలి మెడికల్ కిట్లు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలి. కానీ ఇలాంటివి ఎక్కడ కనిపించడం లేదు కూలీలు త్రాగడానికి నీళ్ల బాటిల్ ఇంటి దగ్గర నుంచి తెచ్చుకుంటున్నారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో నీళ్లు ఎక్కువగా తాగడంతో బాటిల్లో నీళ్లు అయిపోయి తీవ్ర అవస్థలు పడుతున్నారు సేద తీరడానికి టెంటు లేకపోవడం వల్ల పక్కన ఉన్నటువంటి కంపచెట్ల నీడలో కూర్చుంటున్నారు.

కూలీ పడడంలేదు

ఉపాధి కూలి పుల్లూరు నర్సమ్మ

ఉపాధి పనులకు వెళితే 150 రూపాయల పడితే గిట్టుబాటు కావడం లేదు గతంలో గడ్డపార పార మొన్న పెట్టించుకోవడానికి ప్రభుత్వం డబ్బులు ఇచ్చేది ఇప్పుడు ఆ అలవెన్స్ తీసేశారు. గతంలో పని చేస్తుంటే ఒక మనిషిని సపరేట్గా పెట్టి నీళ్లు అందించే సౌకర్యం ఉండేది ఇప్పుడు ఎవరి బాటిల్లో వాళ్ళు తేవడం చాలా కష్టంగా ఉంది అందులో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల వెంటనే అయిపోతున్నాయి వేరే బావుల దగ్గరికి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తుంది.

పని రోజులు పెంచాలి

జూకంటి పౌల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



ఉపాధి కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. రోజు 120 నుండి 150 రూపాయలు మధ్యలో కూలి వస్తుంది. 50 రోజులకు మించి కూలి దొరకడం లేదు. పని దినాలు పెంచాలి. పనిచేసే చోట వసతులు లేవు కల్పించాలి.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శనివారం 22 ఏప్రిల్ 2023



ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



కనగల్ మండలం దర్వేషిపురం గ్రామానికి చెందిన ఇంజిమూరి అంజమ్మ అనారోగ్య సమస్యతో మరణించారు. శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళిలర్పించి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జినుకుంట్ల జయశంకర్, మాధ నర్సింహ, రాములు, అంజయ్య, శ్రీనివాస్, గట్టిగుండ్ల దానయ్య అరేకంటి అంజయ్య, జానయ్య రాజు, మల్లికార్జున్, నకిరేకంటి సైదులు, పిల్లుట్ల మురళి, చిలకరాజు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ఐకేపీ సెంటర్‌ని గ్రామ సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు ఐకేపీ సెంటర్‌ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి ఉప్పలరెడ్డి, ఆవుల నరసింహ, మేడి ఉపేందర్, ఏపీవో పద్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు బలిక మాధవి, రైతులు పాల్గొన్నారు.

మనువాదాన్ని వ్యతిరేకిద్దాం..రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..

- పూలే, అంబేద్కర్ జాతర విజయవంతం చేయాలి
- కరపత్రం విడుదల

నవతెలంగాణ-మిర్యాలగూడ



మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకిద్దాం..భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు నాగార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసులో పూలే అంబేద్కర్ జనజాతర కరపత్రాలు సామాజిక ప్రజా కుల సంఘాలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో కుల వ్యవస్థను కూకటివేలతో పీకి వేయాలని, కుల వ్యవస్థకు మూలమైన మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని నల్లగొండలో జరిగే పూలే, అంబేద్కర్ జాతరకు మిర్యాలగూడ నుండి వేలాదిమంది తరలివస్తున్నట్టు తెలిపారు. సబ్బండ కులాలలో ఉన్న సాంస్కృతిక దళాలను ఒకే వేదిక మీదికి తీసుకొచ్చి ప్రదర్శింపజేయడం, రాష్ట్రస్థాయి నాయకులు, కవులు, కళాకారులు, మేధావులు, ప్రసంగాలు, ఆట పాట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 28న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు నల్లగొండలోని ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో జాతర నిర్వహించబడుతుందని తెలిపారు. షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాధ్గుల శ్రీనివాస్, గీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడాలని, కులం పేరా, మతం పేరా ద్వేషించడం, దూషించడం దాడి చేయడం చంపి వేయడం మానుకోవాలని, అలాంటి రాక్షస మూకలను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ జాతరకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, పగడాల నాగేందర్, అంబటి నాగయ్య, స్కైబాబా, అనిత కుమారి చక్రారి రామరాజు మందడి సైదిరెడ్డి బుర్ర సుధాకర్ అనేకమంది పాల్గొననునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దోసపాటి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు హమీద్,రజక సంఘము జిల్లా కార్యదర్శి పోద్దిల శ్రీను, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొడిరెక్క మల్లయ్య, మాజీ కౌన్సిలర్ పాండు, అవాజ్ జిల్లా నాయకులు ఆయుబ్, రైతు సంఘము నాయకులు మంగారెడ్డి, సీఐటీయూ నాయకులు తిరుపతి రాంమూర్తి, బీసీ సంఘము నాయకులు రాజు, కేవీపీఎస్ జిల్లా నాయకులు పాపారావు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

- ఎస్పీ కే. అపూర్వరావు
- అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు అయ్యేలా చూడాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేర విచారణలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కన్విక్షన్ రేటుని పెంచాలని, జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం కోర్టులలో న్యాయమూర్తులతో చర్చించి కేసుల పురోగతి, విచారణ విషయాలలో అధికారులంతా చురుకుగా పని చేయాలని సూచించారు. ఇదే సమయంలో కోర్టు కేసులలో శిక్షల శాతం మరింత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతి నెల అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. రావు, డీఎస్పీలు నరసింహారెడ్డి, వెంకటగిరి, నాగేశ్వర రావు, రమేష్, సిఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రశాంతత వాతావరణంలో 'రంజాన్' జరుపుకోవాలి

ప్రశాంతత వాతావరణంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఎస్పీ కే .అపూర్వరావు అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాను మత పెద్దలతో సందర్శించి పరిశీలించారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. వేసవి దృష్ట్యా ముస్లిం సోదరులకు ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నర్సింహారెడ్డి, ట్రాఫిక్ సీఐ చిర్ల శ్రీనివాస్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ



చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. మహిళలపై వివిధ రూపాలలో దాడులు జరుగుతూనే ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తానని గతంలో చెప్పడం జరిగిందని కానీ నేటికీ అమలు కాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, విద్యుత్, రైతు చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై పెరుగుతున్న హత్యలు, హత్యాచారాలు, గృహ హింస కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయని వెంటనే కేసులను పరిష్కారం చేసి బాధితులకు న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, జయమ్మ, సుష్మ, విజయలక్ష్మి, వసంత, సుమజ్ఞ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంను శుక్రవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్ల రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ధాన్యం ఆరబోసి తాలు, రాళ్ళు లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ అధికారులు, రైతులకు అవగాహన కలిగించాలని కోరారు. అనంతరం నల్లగొండ పట్టణంలోని రామ లక్ష్మణ్ రైస్ మిల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీల నుండి అన్ లోడింగ్, స్టోరేజి విధానం పరిశీలించారు. ధాన్యం అన్ లోడింగ్ మిల్లు వద్ద వెంటనే చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నిడమనూరు



ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మే ఒకటో తేదీ నుండి మే డే వారోత్సవాలను వాడ వాడనా ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం నిడమనూరులో మేడే సన్నాక సమావేశం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సీఐటీయూ జిల్లా నాయకులు కోదండ చరన్ రాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కుల మతాల కతీతంగా నిర్వహించుకునే ఏకైక పండుగ మే డే ను కార్మికులందరూ ఐక్యంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గతం కంటే నేడు జరగబోయే మే డే ఉత్సవాలు ఒక ప్రాధాన్యతను సంతరించుకోబోతున్నాయని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో మేడే విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందని, విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలని కుటిల ప్రయత్నం చేస్తుందని ఇటువంటి దుర్మార్గమైన చర్యలను కార్మిక వర్గం ముక్త కంఠంతో ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, కందుకూరి కోటేష్ ఆకారపు నరేష్, వింజమూరు శివ, ముత్యాల కేశవులు, బొడ్డు లింగయ్య, తోటపల్లి బాల నారాయణ చంద్రయ్య శ్రీనివాస్ రెడ్డి భాష పాక సైదులు వెంకటమ్మ,మైసయ్య రాములు వింజమూరు పుల్లయ్య, ఎల్లమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- సమయానికి అదనంగా ఐదు నిమిషాలే
- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పరీక్షలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని సూచించారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాల అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష సిబ్బంది, అభ్యర్థులు ఎవరు కూడా సెల్ ఫోను, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు వెళ్లరాదని ఆదేశించారు. అనంతరం డీఈఓ బిక్షపతి మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతికి ఆరు కేంద్రాలు, ఇంటర్మీడియట్‌కు తొమ్మిది కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పదవ తరగతికి నల్లగొండలో రెండు, మిర్యాలగూడలో రెండు, దేవరకొండలో రెండు, ఇంటర్మీడియట్ పరీక్షకు నల్లగొండలో నాలుగు, మిర్యాలగూడలో మూడు, దేవరకొండలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ప్యాడ్, పెన్, పెన్సిల్‌ను తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు విధిగా ఐడి కార్డు ధరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ జగదీష్, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్‌లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అల్ట్రా స్కానింగ్ సెంటర్ మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో అల్ట్రా స్కానింగ్ సెంటర్ మంజూరు చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ శుక్రవారం వైద్యశాఖ మంత్రి హరీష్‌రావును కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీటీజీ మిషన్‌లు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని దిండి ఆస్పత్రిని 10 పడకల నుంచి 50 పడకల ఆస్పత్రిగా మార్చాలని, చింతపల్లి మండలం కిష్టరాయినిపల్లి గ్రామంలో పల్లె దవాఖాన మంజూరు చేయాలని, దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మంత్రిని కోరారు.

23న గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండల పరిధిలోని చిన్న నారాయణపురం శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి ప్రవేశం కోసం ఈ నెల 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు వీటీజీసీఈటీ నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ టీ.రమ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు హాల్ టికెట్ పెన్ను, వాటర్ బాటిల్ తీసుకొని పరీక్ష కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని తెలిపారు.

పూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



ఈనెల 28న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా నగేష్, వృత్తి దారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీ ధర్ కోరారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం సామాజిక సంఘాలు, వృత్తి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణ, రిజర్వేషన్‌లు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం జరిపే ఈ కార్యక్రమానికి అన్ని సామాజిక, వృత్తి దారుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నల్లగొండ ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా మేధావుల ప్రసంగాలతో పాటు కళాకారులచే ఆట,పాట, మాట సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మాట్లాడుతూ మహిళలను, అణగారిన వర్గాలను విద్యావంతులు చేయటంలో కుల వివక్షత, అంటరాని తనం నిర్మూలనకు జీవితం అంతా శ్రమించిన మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిల సందర్భంగా ఏర్పాటు చేసిన జన జాతర కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల, వృత్తి దారుల, సామాజిక సంఘాల నాయకులు చిలుకూరు లక్ష్మి నర్సయ్య, సకినాల రవి, అరూరి వెంకటేశ్వర్లు, నకిరేకంటి అంజయ్య, గాదగోని కొండయ్య, రాచకొండ వెంకన్న, వంటెపాక వెంకటేశ్వర్లు, అంబేద్కర్, చెన్నబోయిన నాగమణి, పి.శశికళ, వంటెపాక క్రిష్ణ, చిలుముల రామస్వామి, ఏర్పుల తాజేశ్వర్, సాకుంట్ల నర్సింహ, నకిరేకంటి అంజయ్య పుట్ట సత్తయ్య మిర్యాల చంద్రశేఖర్, గండమల్ల బాలస్వామి వంగూరి వెంకన్న పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండ 28 తేదీన నిర్వహించే మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ కోరారు. శుక్రవారం కేఎల్ఎన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎంసెట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు జయప్రదం చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. దీనికి ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పేద మధ్య తరగతి విద్యార్థులు దీనిని ఉపయోగించుకోవాలన్నారు. పరీక్ష ఫీజు రూ.100 మాత్రమే చెల్లించి హాల్ టికెట్ పొందాలని కోరారు. మరింత సమాచారం కోసం 7730005726 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్ర సైదా నాయక్, పట్టణ కార్యదర్శి మూడవత్ జగన్ నాయక్, న్యూమన్ తెరుమల్లేష్ కనన తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

- వీఓఏల సమ్మెకు సీఐటీయూ మద్దతు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో ఐదవ రోజు శుక్రవారం వీఓఏల సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మద్దతు తెలుపుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వీఓఏ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే యూనియన్‌తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి డిమాండ్లపై చర్చించి సమస్యల పరిష్కారం చేయాలన్నారు. లేని పక్షంలో రోజువారి నిరసన కార్యక్రమాలు ఈనెల 21 న చెవిలో పువ్వులు పెట్టి నిరసన తెలుపటం, 24 న ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలపటం, 26న రోడ్లు ఊడ్చి నిరసన తెలపడం, 27 న మోకాళ్లపై కూర్చొని నిరసన తెలపడం, 28 బిక్షాటన, 29 ఆకులు తింటూ నిరసన తెలపడం, మే 1న సమ్మె శిబిరం వద్ద మేడే కార్యక్రమం నిర్వహించడం, మే 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, వంటావార్పు కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా నగేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, సంఘం నాయకులు ఏదుల్లా లక్ష్మి, గుడిసె పద్మ, మహంకాళి వనజ కుమారి, గుడిసె సువర్ణ, పాకాల సత్యనారాయణ, దేశపాక సత్తమ్మ, వడ్డగానీ విజయ తో పాటు కార్మికులందరూ పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో ఐకేపీ, వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వీఓఏలు చెవిలో పువ్వులు పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహకారదర్శి ఏర్పుల యాదయ్య సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల, లెంకలపల్లి పాపాచారి, నక్క సిరియాల, పగిళ్ల పురుషోత్తం, ఏంజాల శిరీష, యాస మానస, మేడిపల్లి భాగ్యలక్ష్మి కొడాలి కల్పన, వనపర్తి శోభ, పానగంటి పద్మ, ఐదవ సరిత, మలిగిరెడ్డి శోభ, వేమనపల్లి భారతమ్మ, భీంజి, మాధగోని, వనజ, పగడాల, సునంద, కడారి యాదమ్మ, అయితగోని విజయ, సరిత, కవిత, శాంతి, కరుణ, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీవోఏలు దామరచర్లలో చేపట్టిన సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వీవోఏలు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు సునీత, అజయ్, ఉమా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ఐకెపి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చెవిలో పువ్వు ధరించి ఐకేపీ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం మండల గౌరవాధ్యక్షుడు గొర్ల యాదగిరి, ఉపాధ్యక్షురాలు ఎం నిర్మల, ప్రధాన కార్యదర్శి శ్రీలత, కోశాధికారి సంధ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.

నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఐకేపీ, వీవోఏల ఐదవ రోజు సమ్మె సందర్భంగా శుక్రవారం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వివోఏలు చెవిలో పువ్వులతో రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల నాయకురాలు ఎస్‌కే.సైదాబేగం, ఫర్హాన, రోజారాణి, వెంకటమ్మ, సత్యం, చంద్రకళ, భవాని, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : గ్రామ సమాఖ్య వీఓఏల గౌరవ వేతనం 26,000 ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కేతపల్లిలో శుక్రవారం ఐదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల సుధీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరభద్రయ్య పద్మ, శోభ, వివిధ గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.



ముస్లిం కుటుంబాలకు తోఫాపంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తన సొంత డబ్బుతో అందించిన తోఫాలను మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం కుటుంబాలకు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. పలు కార్యక్రమాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, ముస్లిములు తదితరులు పాల్గొన్నారు.





అగాపే అవార్డు గ్రహీత

చివ్వెంల : బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్‌కు గురువారం ఖమ్మం పట్టణం నందు తిమోతి గాస్పల్ టీం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మంద తిమోతి ఫౌండర్,ప్రెసిడెంట్ మంద సంజీవ్‌రావు కమిటీ అగాపే అవార్డు అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి క్రైస్తవ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి అవార్డు మెమోంటో అందించి శాలువాతో వారిని సత్కరించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఇప్పటికే రెండు సార్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ సామాజిక అవార్డు అందుకొని, అనేక సార్లు స్వచ్ఛందసంస్థల ద్వారా,ఇప్పుడు ఈ అగాపే అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

బొల్లెద్దు వినయ్‌కు దళిత రత్న

• నేడు మంత్రి చేతుల మీదుగా అవార్డు ప్రదానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా వివిధ రంగాలలో స్వచ్ఛందంగా ప్రజాసేవ కార్యక్రమాలు అందించే వారికి అందచేసే దళిత రత్న బిరుదును మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొల్లెద్దు వినయ్‌కు ప్రకటించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను చైతన్య పరిచినందుకుగాను దళితరత్న అవార్డును ప్రకటించినట్లు, శనివారం మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా బొల్లెద్దు వినయ్ దళిత రత్న అవార్డు అందుకుంటానన్నారు.తన సేవలను గుర్తించి అవార్డు ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాదిభిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, అనాజిపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాల్లపల్లి రవిలు బొల్లెద్దు వినయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



మత సామరస్యానికి ప్రతీక రంజాన్

నవతెలంగాణ-కోదాడరూరల్

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫాను అందించి మాట్లాడారు.దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయని విధంగా రంజాన్ మాసంలో ముస్లిములకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం, అదేవిధంగా పేద ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫా అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆత్కూరి శేషు, గుండు సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం, షేక్‌రఫీ, మౌల్‌సాహెబ్‌మౌలానా, రఫీ,బాబిన్, శంశుద్దీన్, గౌసుద్దీన్, గౌస్‌బాబా, రహీముతుల్లా,మందుల నాగయ్య, ఎస్సీ సెల్ మండల ప్రధానకార్యదర్శి సోమపంగుఅంబేద్కర్, సత్యంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



లాటరీ పద్ధతి ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని బేతవోలు గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికను శుక్రవారం కోదాడలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో డ్రా పద్ధతి ద్వారా కోదాడ ఆర్డీఓ కిశోర్‌కుమార్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిక ప్రకారం గ్రామసభలను నిర్వహించి 60 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి 72 మంది అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేశారు.వీరిలో మండలంలోని రామపురం గ్రామానికి చెందిన కుక్కల పుష్పమ్మకు కలెక్టర్ ఇచ్చిన జీవో ప్రకారం ఒక ఇంటిని కేటాయించారు.2019లో జరిగిన హత్య కేసులో తన కొడుకు గోపి మరణించడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిబంధనల ప్రకారం కలెక్టర్ ఇచ్చిన ప్రత్యేక జీవో ద్వారా ఇంటిని కేటాయించారు. మిగతా 59 ఇండ్లను ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్ ప్రకారం 29 ఇండ్లు కేటాయించాల్సి ఉండగా నేరుగా అర్హత కలిగిన జాబితాలో ఉన్న 29 మంది ఎస్సీలకు 29 ఇండ్లు కేటాయించారు.మిగిలిన 30 ఇండ్లను బీసీ, ఇతర కులాలకు సంబంధించిన 42 మందిని అర్హులుగా గుర్తించారు.డ్రాపద్ధతిలో 30 ఇండ్లను కేటాయించారు.అర్హత జాబితాలో ఉన్న 12 మంది నిరాశతో వెనుదిరిగారు.కాగా ఈ కార్యక్రమాన్ని పీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు,సర్పంచ్ వట్టికూటి చంద్రకళనాగయ్య, ఎంపీటీసీ ధనమూర్తి, సైదాబాబు బహిష్కరించారు.అనర్హులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ నాగ దుర్గాప్రసాద్, చిలుకూరు ఎస్సై చల్లా శ్రీనివాస్,జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.జానిమియా, చిలుకూరు, కోదాడ తహసీల్దార్లు శ్రీనివాస్‌శర్మ,రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, పంచాయతీరాజ్ డీఈ సతీష్‌బాబు,డీఎస్ఓ రామారావు, ఆర్ఐ మంత్రి ప్రగడసీతయ్య, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలకు సైన్స్ పరికరాలు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరు కాబడిన పాఠశాల యొక్క సైన్స్ పరికరాలను జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, దాచారం, చింతకుంట్ల, నేరేడుచర్ల పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, మున్సిపల్ చైర్మెన్ చందమళ్ళ జయబాబు, ఎంపీపీ జ్యోతి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ శ్రీలత రెడ్డి, ఎంఈఓ ఛత్రునాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.శంకరయ్య,ఎంపీఓ విజయకుమారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ వద్దు..నగదుబదిలీ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



రాష్ట్రవ్యాప్తంగా గొల్ల కురుమలకు ప్రభుత్వం అందజేస్తున్న గొర్రెల పంపిణీ బదులుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవియాదవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లాకేంద్రంలోని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కార్యాలయంలో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గొర్రెల పంపిణీ పథకం జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసుకుందన్నారు. కానీ మొదటి విడత గొర్రెల పంపిణీలో అనేక అవకతవకలు, అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.గొర్రెల పంపిణీలో కొంతమంది బ్రోకర్లు జొరబడి సాదుకోవడానికి ఉపయోగపడని గొర్రె పిల్లలను, ముసలి గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చిన గొర్రెలను మన రాష్ట్రంలో పంపిణీ చేయడంతో అక్కడి వాతావరణం పెరిగిన గొర్రెలు ఇక్కడ వాతావరణం ఇమడలేక లేకపోతున్నాయన గొర్రెల కాపరుల మాటలు అర్థం చేసుకోవాలని కోరారు. రెండో విడతలో కూడా గొర్రెలనే పంపిణీ చేస్తే ఇతర రాష్ట్రాల్లో దళారులు, కొంతమంది స్వార్థపరులకు మాత్రమే లాభం చేకూరుతుంది తప్ప లబ్దిదారులకు లబ్ది చేకూరడం లేదన్నారు.దీంతో గొర్రెలను రాష్ట్రంలో పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యం కూడా నెరవేరకుండా పోతుందన్నారు.ఈకార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పంచుగట్ల శ్రీనివాస్‌యాదవ్, గోపనబోయిన రవియాదవ్, యాదవ కులస్తులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-తుంగతుర్తి

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు.శుక్రవారం తుంగతుర్తి మండలకేంద్రంలోని వీఎస్.భవనంలో జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ మేరకు వందల ఏండ్లు కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికులంతా ఐక్యం కావాలని కోరారు.పనికి తగ్గ వేతనం,పని భద్రత ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అలవెన్స్‌లు కల్పించాలని, కార్మికులు ఆనాడు సమ్మె చేస్తుండగా పెట్టుబడి వర్గం కార్మికులను కాల్చివేసిందన్నారు.ఆ రక్తం నుంచి పుట్టుకొచ్చిన జెండా ఎర్రజెండా, కార్మికుల హక్కుల దినంగా మేడే సందర్భంగా మే ఒకటి నుండి 7 వరకు అన్ని గ్రామాలలో పట్టణాలలో ఎర్రజెండాను ఎగరవేసి కార్మికుల ఐక్యతను చాటాలన్నారు.ఈరోజు పాలకులు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున మన హక్కులను కాపాడడం కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు కందాల శంకర్‌రెడ్డి, మండలకార్యదర్శులు భాస్కర్, ఉప్పలయ్య, వజ్ర శ్రీను, ప్రజాసంఘాల నాయకులు గడ్డం ఎల్లయ్య, విష్ణుమూర్తి, ముత్తయ్య, రమేష్, విజయమ్మ లక్ష్మీ, జానయ్య, సైదయ్య, బొజ్జ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములను మోసగిస్తున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ-పాలకవీడు



సీఎం కేసీఆర్ ముస్లిములకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని నమ్మబలికి, మాట తప్పారని, వారిని మోసగిస్తూనే ఉన్నాడని నల్లగొండ ఎంపీ ఉత్తమకుమార్‌రెడ్డి ఆరోపించారు.మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం మైనారిటీల అభివృద్ధికి తమపార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందన్నారు. 4 శాతం రిజర్వేషన్ తామే తీసుకొచ్చామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో సమాజం ప్రమాదంలో పడిందని తెలిపారు.స్థానిక నాయకుడు బైరెడ్డి జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ 100శాతం ప్రజలకు సహాయ సహకారాలందించే పార్టీ కాంగ్రెస్సేనని మరువొద్దన్నారు. స్థానిక ఈద్గా నిర్మాణానికి, మసీద్ ప్రహరీ నిర్మాణానికి రూ.10లక్షల కేటాయిస్తూ ఎంపీ ద్వారా హామీ ఇప్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యాగోపాల్‌నాయక్, కొనతం చిన్నవెంకటరెడ్డి, ఎంపీటీసీ మీసాల ఉపేందర్, నీమానాయక్, అందెరాజు, నల్లపు వెంకటేశ్వర్లు,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందించిన యువజన సంఘాలు



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో శుక్రవారం పలు యువజన సంఘాలు కలిసి నిరుపేద కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం అందించాయి. వివరాల్లోకెళ్తే తాటిపాముల గ్రామ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన జోగు యాదగిరి కొన్నేండ్ల నుండి అనారోగ్యానికి గురై 10 రోజుల కింద మృతి చెందాడు.ఆయన భార్య కూడా 12 ఏండ్ల కిందటే మృతి చెందింది.వీరికి ఇద్దరు కుమారులు ఉండడంతో వారి ఆర్థికపరిస్థితి చూసి చలించిపోయిన గ్రామయువత ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకుంది. దానిలో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం, కరుణ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ యువజన సంఘాల సభ్యులు రూ.50వేలను ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, చెవిటి జాషువా, దయాయాదవ్,పెరుమాండ్ల పురుషోత్తం, తాటిపాముల మహేష్, పెరుమాండ్ల ప్రశాంత్ కామిండ్ల మహేష్, ఎర్ర నరేష్,ఎర్ర భాష, బందెల శాంతి, జోగు విజయ్,పెరుమాండ్ల దినాకర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సర్వమత సమ్మేళనానికి తెలంగాణ దిక్సూచి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సర్వమత సమ్మేళనానికి తెలంగాణా దిక్సూచిగా నిలుస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.సూర్యాపేట మండలపరిధిలోని బాలెంల,కాసరాబాద్ గ్రామాలలోని ముస్లిం సోదరులకు తోఫా ఆయన అందజేసి మాట్లాడారు.హిందూ ముస్లిముల ఐక్యత ఎప్పటికీ కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.ముస్లిములకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌నాయుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈదుల యాదగిరి, మండలఅధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రమ్మకు మంత్రి నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు,స్వాతంత్ర్య సమరయోధులు బైరెడ్డి పెద్దమట్టారెడ్డి భార్య బైరెడ్డి రామచంద్రమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డి వారి స్వగృహానికి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, సర్పంచులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెన్ను శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరంధాములు, పొదిల నాగార్జున, గ్రామ శాఖ అధ్యక్షులు కట్ల నాగార్జున, దంతాల వెంకన్న, జనార్దన్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రణయ్, విజయ్, సైదులు, దేవయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బాలుమల్లు రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులుసద్వినియోగం చేసుకోవాలని రైతు బంధు సమితి జిల్లాఅధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్ కోరారు.శుక్రవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని గోరంట్ల, చౌల్లతండా పోలుమల్ల పీఏసీఎస్, మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, వైస్‌ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి ,సర్పంచుల ఫోరంమండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి,నాయకులు గుడ్ల వెంకన్న, తహసీల్దార్ అమన్‌సింగ్,ఎంపీడీఓ సరోజ, గోరంట్ల సర్పంచ్ దామెర్ల వెంకన్న,లావుడ్య వెంకన్న పాల్గొన్నారు.

ప్రతిగింజనూ కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలంలోని మహ్మదాపురం గ్రామ ఆవాసం లాల్‌సింగ్‌తండా వద్ద సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండేటి రజినిసుధాకర్, తహసీల్దార్ ఆమనగంటి శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీటీసీ కొండేటి పవన్, ఉపసర్పంచ్ లాలు, ఏపీఎం అజయ్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు దొంగ యుగంధర్, నాయకులు సముద్రాల రాంబాబు, బిట్టు వెంకన్న, సైదా, కర్నాటి భద్రమ్మ, ఆంగోతు దేవిలి, కొండేటి సరిత, శారదా, సక్కి, సుమతి,అనూష, తదితరులు పాల్గొన్నారు.



సమస్యల్లేకుండా కొనుగోలుకేంద్రాలు నిర్వహించాలి

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో సమస్యలు లేకుండా కొనసాగించాలని, రైతులకు నష్టం లేకుండా చూడాలని రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం మండలపరిధిలోని కందగట్ల, గట్టికల్లు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించి ఆయన మాట్లాడారు. గట్టికల్ ధాన్యం కొనుగోలు కేంద్రం లో నిర్వాహకులకు తగు జాగ్రత్తలు చెప్పారు.అనంతరం ముస్లిం కుటుంబాలకు తోఫా గిఫ్ట్‌ప్యాక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జేసీ మోహన్‌రావు, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, ముద్దం కృష్ణారెడ్డి, తహసీల్దార్ పుష్ప, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి బత్తులప్రసాద్, బ్రహ్మం, సర్పంచ్ ముద్దం శేషమ్మ, సాళమ్మ, వెంకట్‌రెడ్డి, మడ్డివెంకన్న, విజయ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పవిత్ర రంజాన్ పండుగను జిల్లాలో ముస్లిం సోదరులు కుటుంబ సమేతంగా ఘనంగా చేసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ముస్లిం సోదరులకు శుక్రవారం ఒక ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు.



వడదెబ్బ బారి నుండి ప్రజలను రక్షించాలి

నవతెలంగాణ-మోతె

ప్రకృతిలో లభించే పండ్ల రసాలను సేవింపజేసి వడదెబ్బ బారి నుండి ప్రజలను రక్షించాలని ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక శ్రీ శక్తిభవన్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు.ఐకేపీలో అక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాల్లో అధికారులు విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ ఈ సమావేశంలో జెడ్పీటీసీ పుల్లారావు, ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ యాదగిరి, అధికారులు,సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.



వడదెబ్బపై అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలంలోని కరివిరాల గ్రామంలో శుక్రవారం డాక్టర్ భూక్యానాగునాయక్ వడదెబ్బపై అవగాహన కల్పించారు.వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ప్రజలకు ఉదయం 10 గంటల నుండిసాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే పనులకు వెళ్లాలని సూచించారు.అన్ని గ్రామాల్లోనూ ఓఆర్ఎస్ డిపో ఏర్పాటు చేశామన్నారు.జ్వరం, శరీర ఉష్ణోగ్రత 102, తలనొప్పి, చెమటలు పట్టడం, చర్మం పొడిగా మారడం, రక్తపోటు, బీపీ తగ్గడం, తికమకపడడం, మూర్ఛ, కడుపులో తిప్పడం, నాలుక పిడచకట్టడం, నీళ్ల విరోచనాలు వంటి లక్షణాలు ఉంటే వడదెబ్బగా చెప్పవచ్చన్నారు.నివారణకు తలపై రక్షణకు రుమాలు, టోపీ, తెల్లని దుస్తులు ధరించడం, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ మొదలగు పానీయాలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, గ్రామసర్పంచ్ వెలుగు వెంకన్న,హెచ్ఈఓ సముద్రాలసూరి, ఉపసర్పంచ్ మోరసంధ్య, గ్రామ కార్యదర్శి దత్తు, ఏఎన్ఎం నాగమణి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, లకావత్ యాదగిరి, చారి, నవీన్, అంగన్‌వాడీ టీచర్‌చెన్నబోయిన నిర్మల, ఆశాకార్యకర్తలు మాధురి, యాదమ్మ, కొమురమ్మ,సైదమ్మ, పార్వతి పాల్గొన్నారు.



కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

వస్తువులు, సరుకులను ఎగుమతి, దిగుమతి చేస్తున్న వివిధ విభాగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులందరికి కేంద్ర ప్రభుత్వం సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని నెమ్మికల్లు గ్రామంలో శుక్రవారం హమాలీ కార్మికులకు ఆయన గుర్తింపుకార్డులు అందజేసి మాట్లాడారు.సమాజం పురోగతి సాధించడం లో హమాలీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.వారి కుటుంబాలకు ఆర్థికభద్రత,ఆరోగ్య రక్షణ, పనిలో ప్రమాదం జరిగితే ప్రమాదాలకు భరోసా లేదన్నారు.బరువులు మోసి నెత్తురుడిగి యుక్త వయస్సులోనే ఇతర పనులు చేయ లేని పరిస్తితి ఉందన్నారు. 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 29 న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లో హమాలీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబ్బయ్య, విజయరెడ్డి, నాయకులు గంగయ్య, శ్రీనివాస్, నర్సింహ, సోమయ్య, జైల్‌సింగ్, వెంకన్న, జానయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గానికి రూ.45 కోట్లు మంజూరు



నవతెలంగాణ - భువనగిరి
సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన సీఎం రూ.45కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఉమ్మడి నల్లగొండ జిల్లామంత్రి జగదీశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం



నవతెలంగాణ -ఆలేరు రూరల్
మండలంలోని శారాజిపేట గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఇన్నోవేషన్ దినోత్సవం సందర్భంగా ఇంటింటా ఇన్నోవేటర్ ఆన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీఓ సలీం ,టీఎస్ ఐ సి ప్రతినిధులు ప్రణయ్ కుమార్, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఏం కొనేటట్టులేదు... తినేటట్టులేదు

- అమాంతం పెరిగిన నిత్యావసర ధరలు
- పెరిగిన ధరలతో పేదల జేబులకు చిల్లులు





నవతెలంగాణ - ఆలేరు టౌన్
పెరిగిన నిత్యావసర వస్తువుల సరుకుల ధరలతో పేద ప్రజలు మార్కెట్‌కు వెళ్లి ఏం కొనేటట్టు లేదు, ఏం తినేటట్టు లేదు. గ్యాస్ వీటికి తోడు గ్యాస్ ధర అమాంతం దాదాపు రూ. 1200 కు చేరింది. మార్కెట్‌కు రూ.5వేలు తీసుకెళ్తే సరపడా వస్తువులు రావడంలేదు. చిరుధాన్యాలు మినప పప్పు,కందిపప్పు, పెసరపప్పు, బొబ్బర్లు, శనగలు , ఏ చిరుధాన్యాలు చూసిన ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. పెంచిన డీజిల్, పెట్రోలు పెంచడంతో ట్రాన్స్‌పోర్ట్ రవాణా చార్జీలు పెరిగి అన్ని రకాల నిత్యవసర సరుకులు పై పడింది. పెరిగిన గ్యాస్ ధరలతో పేదలు, గ్రామాలలో కట్టెల పొయ్యికి ప్రాధాన్యత నిస్తున్నారు. విద్యుత్ చార్జీలు, వంట నూనెల పెరుగుదల కారణంగా ఇంటి ఖర్చులు అమాంతం పెరిగిపోయాయి.2021-22 సంవత్సరాలు పోల్చితే ఈ ఏడాది నెలనెలా ఇంటి ఖర్చులు పెరిగిపోతూనే ఉన్నాయి. పెరిగిన అన్ని రకాల
వస్తువుల ధరల కారణంగా కొనడంలేదని కిరాణా షాప్ యజమానులు చెబుతున్నారు.గతేడాది పచ్చడి కారం కేజీ రూ.500 ఉండగా నేడు రూ.800 వరకు పలుకుతుంది. జిలకర కేజీ 250 రూపాయలు ఉండగా, నేడు రూ.500 పలుకుతుంది. కేవలం ఒక రిఫైన్డ్ ఆయిల్ ధర కాస్త తగ్గుముఖం పట్టింది. విజయ పల్లి నూనె రూ.180 వరకు పలుకుతుంది. గడచిన ఐదేండ్లలో పాల ప్యాకెట్ ఆఫ్ లీటర్ ధర రూ. 22 , 23, 25 ఉండేది. ప్రస్తుతం ఆఫ్ లీటర్ ప్యాకెట్ పాల ధర రూ.32, 33 చేరింది. మైసూర్ శాండిల్, పియర్స్ , లక్స్, 75 గ్రాముల ప్యాకింగ్ ధర 32 రూపాయల నుండి 40 రూపాయల వరకు ఉండేది, సోపుల ధరలు 60 రూపాయల నుండి 70 రూపాయల వరకు చేరాయి.

పెరిగిన దుస్తుల ధరలు

రెడీమేడ్ దుస్తులు సైతం అమాంతం పెరిగాయి. వివాహాలు పండగలు ఇతర వేడుకలకు నిత్యావసర సరుకులు కొనుగోలు తో పాటు, నూతన వస్త్రాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వివాహాది శుభకార్యాలలో వాడే స్టీల్ ఇతర గృహ ఉపయోగకర వస్తువుల ధరలు పెరిగాయి.

పట్టణ గ్రామీణ ప్రాంతాల కిరాణా షాపులు నిర్వహణ వ్యయం పెరిగింది

ములుగు అమర్నాథ్ ,ఒల్ సేల్ కిరాణా షాప్ యజమాని

అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన కారణంగా వస్తువుల కొనుగోలులో వ్యయం పెరిగింది. కార్పొరేట్ మాల్స్ రాక కారణంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారస్తులు వ్యాపారం చేయడం కత్తి మీద సాముగా మారింది. దీనికి తోడు ఆన్లైన్ అన్ని రకాల వస్తువులు బుక్ చేస్తుండడంతో , కిరాణా షాప్ లలో వినియోగదారుల కొనుగోలు శాతం పడిపోయింది.

పెరిగిన ధరలను నియంత్రించాలి
సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు
మాజీ సింగిల్ విండో చైర్మెన్ మొరిగాడి చంద్రశేఖర్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్ గ్యాస్ పెట్రోలు ఆహార ఉత్పత్తుల ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నియంత్రించాలి. ధరలతో రైతుకు అదనంగా వస్తున్న ఆదాయం అంటూ ఏమీ లేదు. మధ్య దళారీ వ్యవస్థ వేళ్లను నాటుకొని పోయింది. దళారీ వ్యవస్థ కారణంగా అటు రైతు లాభపడడం లేదు. ఇటు వినియోగదారుడు లాభపడడం లేదు. 2018 సంవత్సర కాలంలో 5000 రూపాయలతో సామాన్యుడి ఇల్లు గడిచేది. నేడు అది మూడింతలు పెరిగి 15 వేల సంపాదిస్తే గాని కుటుంబం గడప లేని పరిస్థితి నెలకొంది. బిజెపి ప్రభుత్వం వచ్చాక కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత కల్పిస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోంది. ఉత్పత్తులపై పన్నుల పేరు అదనపు భారం పడుతుంది.

ప్రతి గడపలోనూ బీర్ల అయిలయ్యకు ఆదరణ



నవతెలంగాణ యాదగిరిగుట్ట
యాదగిరిగుట్ట పట్టణంలో నాలుగు రోజులపాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర బ్రహ్మాండమైన ప్రజల ఆశీర్వాదంతో భారీ జన సంద్రోహం మధ్య కొనసాగిందని, ప్రతి గడప ప్రతి మెట్టు ప్రతి వ్యక్తిని బీర్ల అయిలయ్య కలిశారని, ప్రతి గడపలో ప్రజలు బీర్ల అయిలయ్య కు ఆదరణ చూపించారని, ఎన్నికల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య గెలుపు ఖాయమని ప్రజలు హామీ ఇస్తున్నారు. ప్రజలకు మంచి చేసే నాయకుడు కావాలని ప్రజలు కోరుతున్నారు. అలాంటి నాయకుడు నియోజకవర్గంలో బీర్ల అయిలయ్య ఉన్నాడని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేను నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తానని ప్రజలకు బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు.

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం
రైతు పండించిన ప్రతి వరి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని గుడిమల్కాపురం, నారాయణపురం,జనగాం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా చేస్తున్న సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడే లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు ఉచిత విద్యుత్తు వంటి పథకాలు ప్రవేశపెట్టి అన్నదాతలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా నారాయణపురం గ్రామానికి చెందిన బొమ్మగాని రమేష్,చిలువేరు సోమయ్యకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి,జెడ్పిటిసి వీరమల్ల భానుమతి గౌడ్,ఎంపీటీసీ శివరాత్రి కవితా సాగర్,సర్పంచులు శికిలమెట్ల శ్రీహరి,మన్నే పుష్పలత,కురుమిద్దె కలమ్మ,సుర్వి యాదయ్య,ఏట ఉమారాణి,పిఎసిఎస్ డైరెక్టర్లు,మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

27,28న పూలే,అంబేద్కర్ జన జాతరలను జయప్రదం చేయండి

- సామాజిక సంఘాల ఐక్యవేదిక పిలుపు



నవతెలంగాణ - భువనగిరి
ఈనెల 27న చౌటుప్పల్,28న భువనగిరి జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవనంలో నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన జాతర సభలను జయప్రదం చేయాలని ఎచేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు కోరారు. శుక్రవారం భువనగిరిలో దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్టు భవన్‌లో జరిగిన చేతి వృత్తిదారులు, సామాజిక సంఘాల సమావేశం ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక ఉద్యమాలను నిర్మించి బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ సమావేశంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నరసింహ, ప్రధానకార్యదర్శి మద్దేపురం రాజు ,కెజికెఎస్ జిల్లా అధ్యక్షుడు రాగీర్ కిష్టయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అన్నంపట్ల కృష్ణ, కార్యదర్శి సందెల రాజేష్,రజక వృత్తిదారుల సంఘం నాయకులు వడ్డెబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ పాదయాత్ర బృందం డిమాండ్
- సీపీఐ(ఎం) సంఘీభావం, సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం
మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ పాదయాత్ర బృందం ఇన్‌చార్జి , ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర రెండవ రోజు మండలంలోని అల్లందేవి చెరువు, సర్వేలు, శేరిగూడెం, చిమిర్యాల, మహమ్మదాబాద్, వెంకం భావితండా, నారాయణపురం గ్రామాల్లో కొనసాగింది. అల్లందేవి చెరువు,షేరి గూడెం, చిమిర్యాల గ్రామాల్లో సీపీఐ(ఎం) నాయకులు దోడ యాదిరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, జి శ్రీనివాసచారి, తుమ్మల నర్సిరెడ్డి,బొమ్మగొని శంకరయ్య తదితరులు పాదయాత్ర బృందం సభ్యులకు పూలమాలలు వేసి స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం తో పాటు దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన డిండి ఎత్తిపోతల ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలన్నారు. చర్లగూడెం ప్రాజెక్టుకు నీళ్ల తీసుకువచ్చేందుకు కాలువల తవ్వకం పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయని బీజేపీని గద్దె దింపాలన్నారు.నీటి వాటాల పంపిణీలో బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యం వల్లే కృష్ణా నదిలో నీటి వాట దక్కడం లేదన్నారు. దీంతో దక్షిణ తెలంగాణ ముఖ్యంగా నల్లగొండ జిల్లా కరువు కాటకాలకు గురవుతుందన్నారు.నల్లగొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్ఎల్బీసీ, ఏఎమ్మార్,బివెళ్ళంల, సాగర్ వరద కాలువ, డిండి లిఫ్టులో భాగంగా చేపట్టిన సింగరాజుపల్లి,గొట్టిముక్కల, చింతపల్లి,కిష్టరాయనిపల్లి, చర్లగూడెం బ్యాలెన్స్ రిజర్వాయర్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు ఆర్. అంజచారి, కే.శ్రీనివాస్, బి. గాలయ్య, బి.నరసింహ,జి. రామచంద్రం, పి.వెంకటేశ్వర్లు, ఎన్.రామలింగం, గిరి రమా, బి.వెంకటేష్, బి.నరేష్, బి.లాలు,ఎం.మురళీకృష్ణ, బీ.జగన్, సిహెచ్.పాండురంగారావు, సిహెచ్. అంజయ్య, కలకొండ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా మందులు నిల్వచేసిన వారికి మూడేండ్లు జైలు శిక్ష

- రూ.20 వేల జరిమానా

నవతెలంగాణ -భువనగిరి
లైసెన్స్ లేకుండా మందులు నిల్వ చేసిన నిందితులకు శుక్రవారం ప్రిన్సిపాల్ అసిస్టంట్ సెషన్స్ కోర్టు భువనగిరి కోర్టు ధశరధ రామయ్య ,సెక్షన్ 18సి డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 ఉల్లంఘించి నందుకు గాను మూడేండ్లు జైలు శిక్ష, ఒక్కొకరికి రూ.20వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకుంటే మరో 3నెలల సాధారణ శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చారు. వివరాలను పరిశీలిస్తే ... కె.ఎట్టి బాబు, ఏ.జ్యోతి భువనగిరిలో మందుల షాప్‌ను నిర్వహిస్తున్నారు. అనుమతి లేకుండా పి.మనోహర్ అనే వ్యక్తి ఇంట్లో మందులు నిల్వ చేశాడు. దీనిపై అప్పటి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ లు బి.గోవింద్ సింగ్, శ్రీకాంత్ సదరు ఇంటిని తనిఖీ చేసి, పంచనామా నిర్వహించారు. కె. దేవేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆరోపణ పత్రాన్ని దాఖలు చేశారు. జడ్జి శ్రీ ధశరధ రామయ్య ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన సాక్ష్యాలను పరిశీలించి వారిపై ఆరోపణలు రుజువైనట్లుగా పేర్కొన్ని పై శిక్షను విధించారు. ప్రాసిక్యూషన్ తరుపున పి. సత్యనారాయణ , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించగా జె.అశ్విన్ కుమార్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ యాదాద్రి భువనగిరి సాక్షాలను కోర్టులో ప్రవేశ పెట్టినారని జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం



- సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-గుండాల
బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల కాలంలో పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆ ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి,సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు.శుక్రవారం మండలంలోని అనంతారం గ్రామంలో సీపీఐ పార్టీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతారం గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని,వ్యవసాయ రంగానికి సబ్సిడీ కోత విధించి అన్ని రకాల క్రిమిసంహారక మందుల ధరలు పెంచిందన్నారు. గ్యాస్,పెట్రోల్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారని అన్నారు.దేశంలో మతరాజకీయాలు కొనసాగిస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుందని,శాంతి భద్రతలకు విగాతం కలిగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉజ్జిని రత్నాకర్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,మండల కార్యదర్శి అనంతుల శ్రీనివాస్ నాయకులు సుంకరి రామచంద్రయ్య,గుర్రం మోహన్ రెడ్డి,పడకంటి సత్యనారాయణ,గూడెపు వెంకటయ్య,కొర్న ఏసేపు,కొమురయ్య,స్వామి, వెంకటేష్, రాజు,భిక్షం,అక్తర్,దయాకర్ రెడ్డి,యాదయ్య,బక్కయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చౌటుప్పల్
కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ సుల్తాన్ రాజు తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు కంటి వెలుగు పరీక్షలు చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల పాలిట పెద్దన్నలా అంధత్వంతో ఎవరూ బాధకూడదనే సంకల్పంతో కంటి వెలుగు కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ నెల 24,25,26 తేదీల్లో గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో మరిన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటంరాజు, ఎస్.జయంత్, సౌజన్య, శశికళ, నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు తొర్పునూరి నర్సింహగౌడ్, ఎఎన్ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ పారిజాత, ఆశా వర్కర్లు పద్మశ్రీ, ఫర్హాత్, మంగ, విజయ ప్రజలు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరు రూరల్
మండలంలోని మాటూరు, అమ్మనబోలు, గొలనుకొండ, షరాజుపేట ,టంగుటూరు ,కొల్లూరు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ మొగలగాని మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ ప్రారంభోత్సవానికి ఎంపీపీ జడ్పిటిసి మదర్ డైరీ చైర్మన్ వైస్ ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీ సింగిల్ విండో చైర్మన్ డైరెక్టర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రంజాన్ కిట్లు పంపిణీ



నవ తెలంగాణ-భువనగిరి రూరల్
భువనగిరి మండలం పలు గ్రామాలలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సొంత నిధుల తోటి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కానుకగా అందజేశారు.ఈ కార్యక్రమాన్నిద్దేశించి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడుతూ మండలంలోని తాజ్పూర్ , హనుమాపురం, వడపర్తి,బి ఎన్ తిమ్మాపురం, బస్వాపురం గ్రామాలలో అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్. ఎంపీపీ నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, హనుమపురం సర్పంచ్ ఏడ్ల రాజేందర్ రెడ్డి, ఎంపీటీసీ సామల వెంకటేష్, బి మధుసూదన్ రెడ్డి, జక్కా రాఘవేందర్ రెడ్డి, అనంతారం సర్పంచ్ చిందం మల్లికార్జున్, బొమ్మరపు సురేష్, తాజ్ పూర్ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, రైతు మండల కన్వీనర్ కంచి మల్లయ్య , బసవపురం సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, తిమ్మాపురం ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, మాజీ సర్పంచ్ డోకె బాలకృష్ణ, సిలివేరు మధు, జిన్నా నరసింహ, రవికుమార్, సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు డాక్కెన ప్రభాకర్, ఉడుత రామచంద్రయ్య, ర్యాకల శ్రీనివాస్, కొండల్ రెడ్డి, హనుమ గంటి వెంకటేష్, ఆముదాల రమేష్ గౌడ్, గోమూరి మైపాల్ రెడ్డి, రాసాల శ్రీశైలం, నాగపురి కృష్ణ పాల్గొన్నారు.

వలిగొండ రూరల్:మండల పరిధిలోని మొగిలిపాక, కేర్చిపల్లి,గోకారం గ్రామాలలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సొంత డబ్బుతో ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మెన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు, కనికరపు రాము, బిమనబోయిన భిక్షపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ భిక్షపతి,మాజీ ఎంపీటీసీ రమేష్,మైనారిటీ నాయకులు షేక్ సైదులు,షేక్ మౌలానా,మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : రంజాన్ పండగ సంద ర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి ఆధ్వర్యంలో పట్టణం లోని ఫేమస్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, తంతం భార్గవ్, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, సామల వేణు, టంటం రఘు, నాయకులు పంజాల సత్తయ్య, ముస్లిం సోదరులు ,తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐకి ఘన సన్మానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎస్ఐ ఇద్రిస్ అలీని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శంకరయ్య సిద్ధిరాములు ,బాలకృష్ణ .బాలరాజు, మహేందర్ ,సిద్ధులు, నర్సింలు, బాలరాజు, నాగరాజు, శంకర్ ,నరేందర్ ,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల, ముస్త్యాలపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షుల ఎన్నిక

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని చందుపట్ల, ముస్త్యాలపల్లి గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల ఎన్నికల నిర్వహించినట్లు మండల కోర్ కమిటీ సభ్యులు తెలిపారు. చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షునిగా పిట్టల వెంకటేష్, ముస్త్యాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా వడ్డే మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నానం కృష్ణ గౌడ్, పాశం శివానంద్, వళ్ళందాస్ ఆదినారాయణ, గడ్డమీది వీరస్వామి, మట్ట శంకర్ బాబు, చిక్కుల వెంకటేష్, రమేష్, పాక వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని సంగెం, వర్కట్ పల్లి, జాలుకాలువ,గొల్లపెల్లి, నెమలికాలువ, నాగారం. లోతుకుంట, నర్సాయగూడెం గ్రామాలలో యాసంగి పంట, డీఆర్డీఏ సెర్ప్ ఆధ్వర్యంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, ఎమ్మార్వో గణేష్ నాయక్, మార్కెట్ ఏపీఎం జానీమియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు దళారులకు వరి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకే మార్కెట్లో అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగెం సర్పంచ్ కీసరి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, వర్కట్ పల్లి సర్పంచ్ మీసాల శేఖర్,గోకారం సర్పంచ్ మాధవి సురేందర్, గొల్లపెల్లి, నాగారం ఎంపీటీసీ బెలిదే సునీత నాగేశ్వర్, నెమలికాల్వ సర్పంచ్ బిక్షపతి, లోతుకుంట సర్పంచ్ రాచకొండ బచ్చయ్య, ఎంపిటిసి పసల జ్యోతి విజయ్ మరియు ఇన్నయ్య పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గదిని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ- తుర్కపల్లి

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కుటుంబ నియంత్రణ గదిని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,ఎంపీటీసీలు బో రెడ్డి వనజ హనుమంత రెడ్డి, గిద్దె కరుణాకర్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సుధీర్ రెడ్డి ,డాక్టర్ వంశీకృష్ణ ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ ,మేకల అమలా బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీలు తలారి శ్రీనివాస్, గూగులోతు మోతిరం నాయక్, బానోతు భాస్కర్ నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

గుండాల:మండల కేంద్రంలోని వాసవీ గార్డెన్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల మాట-ముచ్చట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు,ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

తుర్కపల్లి:మండలంలోని దత్తయిపల్లి గ్రామంలో సర్పంచ్ వెన్న కూచి రామ్మోహన్ శర్మ అద్వర్యంలో సీసీరోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను ఎంపీపీ భూక్యా శుశీల రవీందర్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్చైర్మెన్ ధనావత్ భీకు నాయక్ ,పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కమిడిశెట్టి నర్సింహులు, మండ కోఆపషన్ రహ్మత్, వాసలమర్రి సర్పంచ్ పోగుల ఆంజనేయులు, తీర్మాలపూర్ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ,, ఇబ్రహీంపూర్ సర్పంచ్ నాగారం మహేందర్, వార్డు సభ్యులు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- **ప్రభుత్వ విప్ గొంగిడి సునీత**

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో పిఏసిఎస్ చైర్మన్ మొగలిగాని మల్లేశం ఆధ్వర్యంలో రబి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన వరి ధాన్యాన్ని రైతులు మార్కెట్కు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని అన్నారు.గత ప్రభుత్వాల చేయని విధంగా, అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నార్మల్ మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మొటకొండూరు జెడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి , చైర్మెన్ మొగులగాని మల్లేశం, మార్కెట్ చైర్మెన్ గడ్డమీద రవీందర్,వైస్ చైర్మన్ గదపాక నాగరాజు, ఆలేరు పురపాలక సంఘం వైస్ చైర్మెన్ మురిగాడి మాధవి వెంకటేష్, ఏడిఏ వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చింతకింది చంద్రకళ మురహరి సీఈవో ఇందూరి వెంకటరెడ్డి, మండల వ్యవసాయ అధికారిని . పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా సుతిలి తాడు అందజేయడం అభినందనీయం

నవతెలంగాణ- రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులకు పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి లక్ష రూపాయల విలువైన సుతిలి తాడును ఉచితంగా అందజేయడం అభినందనీయమని ఆ సంఘం చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ అన్నారు. శుక్రవారం పిఏసిఎస్ వైస్ చైర్పర్సన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి సమకూర్చిన సుతిలితాడును సిరిపురం గ్రామ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంట కోసి వడ్లు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి అమ్ముకునేంతవరకు రకరకాల ఖర్చులు తప్పనిసరిగా పెట్టాల్సి వస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు ఉపయోగపడే, రైతుల ఖర్చులు తగ్గించే విషయంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీ బడుగు రమేష్, పిఏసిఎస్ సీఈవో జంగారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, పాల సంఘం చైర్మెన్ దాడి మల్లారెడ్డి, నాయకులు కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్ రెడ్డి, గురువయ్య, పున్న వెంకటేశం, పోలేపాక కృష్ణ, బల్గురి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి, సంగిశెట్టి సత్యనారాయణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గంలో బట్టి విక్రమార్క పాదయాత్ర పై రూట్ మ్యాప్ పరిశీలన



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఈనెల 30,వచ్చే నెల1,2వ తేదీల్లో ఆలేరు నియోజకవర్గంలో భట్టి విక్రమార్క పాదయాత్ర నిర్వహించనుండగా పట్టణం జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలన చేశారు.ఈ సందర్భంగా రూట్ మ్యాప్,పలు అంశాలపై కాంగ్రెస్ పార్టీ పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తో కలిసి ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య చర్చల్లో పాల్గొన్నారు.బట్టి విక్రమార్క పాదయాత్ర ఏయేగ్రామాల మీదుగా వెళ్తుందో,జనసమికరణ,రూట్ మ్యాప్ వంటి విషయాలను చర్చించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆలేరు, యాదగిరిగుట్ట ఎంపీపీలు గంధ మల్ల అశోక్, చీర శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట, ఆలేరు, రాజపేట మండలాల అధ్యక్షులు కానుగు బాలరాజు, కే వెంకటేశ్వరరాజు, మహేందర్ పాల్గొన్నారు.



శర్బనాపురంలో జిందేశామదర్ బాబా దర్గా ఉర్సు

ఆలేరు రూరల్ :మండలంలోని శర్బనాపురం గ్రామంలో జిందేశా మదర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వాహకులు పూజారి బాబు శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేగురుతుందని వారు పేర్కొన్నారు . అంతకుముందు గ్రామంలో పీరులతో డప్పు చప్పులతో డోలు వాయిద్యాలతో దర్గాకి చేరుకున్నారు .అనంతరం ఐలయ్య ని శాలువాతో బాబా సన్మానించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రాజు, బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్ ,ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్ ,సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు సుదగాని సత్త రాజయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిగిరి సారయ్య ,సైదాపురం సురేష్, శ్రీశైలం మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూనిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు చేస్తున్న ఆందోళన శుక్రవారం 36వ రోజు కొనసాగిందిజ సర్పంచ్ బుజ్జీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి ఉపాధ్యాయు రాలు బోడ యాదలక్ష్మి శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత ,ఆశా వర్కర్ సుజాత, తల్లులు అనూష ,భాగ్య పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



ఊదరి లక్ష్మి దశదినకర్మకు హాజరైన హరి శంకర్ గౌడ్

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని వట్టూరు గ్రామంలో ఊదరి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు బిజెపి రాష్ట్ర నాయకులు సుధా గాని హరి శంకర్ గౌడ్ శుక్రవారం హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో శంకర్, వెంకట్ ,పరశురా రాములు ,కుటుంబ సభ్య తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ పథకంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని పల్లెపహడ్ గ్రామ పంచాయితీ పరిధిలో గల రైతు వేదికలో శుక్రవారం రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ ,ముల్కలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప , రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్ , మండల పశు వైద్యాధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో మానే ఉమాదేవి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు,, ఏఈఓ దివ్య, ములకలపల్లి, పల్లెపహాడ్ పంచాయితి కార్యదర్శులు, కూరెళ్ళ నాగరాజు, మణి ప్రసాద్,గొర్రెల పంపిణీ లబ్ధిదారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు .



ముస్లిములకు బట్టలు పంపిణీ

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని గుడిసెలలో నివసించే నిరుపేద ముస్లిం మైనారిటీకి చెందిన పేద పిల్లలకు రంజాన్ పండుగ సందర్భంగా నూతన బట్టలను నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండి.ఇంతియాజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద పిల్లలు ఎవ్వరు కూడ రంజాన్ సందర్భంగా నూతన బట్టలు లేవని నిరుత్సాహ పడకూడదని సుమారు 20 మంది పిల్లలకు నూతన బట్టలు ఉచితంగా అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ పి ఆర్ ఓ ఇశ్రత్ జహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇస్తియాక్ పాల్గొన్నారు.

శ్రీ ఆర్ కే హాస్పిటల్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ ఆర్ కె హాస్పిటల్, చావ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా లను ఆర్ కె హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ అందజేశారు. వెయ్యి రూపాయల విలువ గల నిత్యవసర



భువనగిరి

సరుకులను 15 పేద కుటుంబాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

భువనగిరి : 24 వ వార్డులోని ముస్లిం సోదరులకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆద్వర్యంలో వై ఎల్ ఎన్ ఎస్ బ్యాంక్ డైరెక్టర్ చల్లగురుగుల రఘుబాబు రంజాన్ తోఫాలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగ శ్యామ్ గౌడ్ ,మహమూద్, జహీర్, ఆరిఫ్ పాల్గొన్నారు



పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలి

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతల సహకారం అభినందనీయమని, పాఠశాలల బలోపేతానికి దాగలు ముందుకు రావాలని దేవరకొండ శాసనసభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద గల అక్కంపల్లి పునరావాస కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో తేరా పౌండేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని ప్రారంభించి, చదువులో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఉపకార వేతనం, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నన్నారు. దాతలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించి, పేద విద్యార్థుల చదువుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వై.వల్లపరెడ్డి, మండల విద్యాధికారి తరి రాము, స్థానిక సర్పంచు కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, తేరా ఫౌండేషన్ అధ్యక్షులు తేరా రఘురాంరెడ్డి, తేరా చెర్మెన్ తేరా వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎన్.లచ్చిరెడ్డి, పి.పరమేష్‌యాదవ్, ఎ.నరసింహ యాదగిరి, రంగారెడ్డి, చందు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు బీఆర్ఎస్‌కు బలం

- ప్రభుత్వం విప్ గొంగడి సునీత మహేందర్ రెడ్డి


నవ తెలంగాణ -బొమ్మలరామారం



కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల చీకటిమామిడి గ్రామంలో బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి మండల గులాబీ శ్రేణులు పెద్ద మొత్తంలో విచ్చేసి ఈ ర్యాలీ నిర్వహించారు. చీకడమామిడి క్లస్టర్ గులాబీ మయమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు అడిగే దమ్ము ధైర్యం రాష్ట్రంలో ఒక బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు ఒక తెలంగాణలోనే ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమ పరుగులు పెట్టడమే గులాబీ శ్రేణులకు ఆత్మసైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. తమ బలం.. బలగం మొత్తం గులాబీ సైన్యమన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ శ్రేణులలో జోష్ నింపుతున్నాయన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఆత్మీయ అనుబంధాన్ని, బలోపేతం చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్త ప్రధాన పాత్ర పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కుషాంగుల సత్యనారాయణ, సింగల్ విండో చైర్మెన్ బాల్ నరసయ్య, వైస్ చైర్మెన్ కొండల్ రెడ్డి, మండల కో ఆప్షన్ అదిల్,నాయకులు, మన్నె శ్రీధర్, మచ్చ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, జూపల్లి భరత్, దామోదర్ గౌడ్, నవీన్ గౌడ, గణేష్, బీరప్ప, ఈశ్వర్ గౌడ్, అనిల్, గోవిందు, సోషల్ మీడియా సాయికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో విషాదం

గుండెపోటుతో కార్యకర్త మృతి



మండలంలోని చీకటిమామిడి ఎస్‌బీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్త గుండెపోటుతో మృతిచెందడంతో విషాదం చోటు చేసుకుంది. మండలంలోని చీకటి మామిడి క్లస్టర్ గ్రామాలకు కలిపి మండల స్థాయి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొనడానికి వచ్చిన కంచల్ తండా కు చెందిన పార్టీ కార్యకర్త ధీరావత్ నాను సింగ్ (48) గుండెపోటుకు గురికాగా వెంటనే మెరుగైన వైద్యం కోసం భువనగిరి జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మతి చెందాడు. మతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. సమావేశానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మెన్ మహేందర్‌రెడ్డి హాజరయ్యారు.

మతుని కుటుంబానికి అండగా నిలుస్తా గొంగడి సునీత

కంచల్ తండాకు చెందిన దీరావత్ నాను సింగ్ గుండె పోటుతో మతి చెందారు. సమావేశం ముగిసిన వెంటనే ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మెన్ మహేందర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.50వేల ఆర్థిక సహాయం



అందజేశారు. కుటుంబానికి అండగా నిలుస్తానని పార్టీ తరపున అన్ని సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.



పాఠశాలల్లో కార్పొరేట్ వసతులు కల్పించడమే లక్ష్యం

ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-దామరచర్ల

ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని ఇరికిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల నందు మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఆధునీకరించబడిన తరగతులను శుక్రవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా రూ14.43 లక్షలతో ఇర్కిగూడెం పాఠశాల విద్యార్థులకు సౌకర్యవంతంగా అన్ని వసతులు కల్పించిందని తెలిపారు. మండలంలో 16 పాఠశాలలను మే చివరి నాటికి అన్ని పనులు పూర్తి చేసి పాఠశాల పున ప్రారంభం నాటికి అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు నందిని రవితేజ, జడ్పీటీసీ ఆంగోత్ లలిత హాథిరాం, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు వీర కోటిరెడ్డి, ఎంపీటీసీ రాయి కింది సైదులు, గ్రామ సర్పంచ్ ఎల్.నాగేంద్ర శేఖర్, మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ.సత్యం, ఎస్ఎంసీ చైర్మెన్ డీ. శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ సతీష్, నాయకులు ఎండీ.యూసుఫ్, బాల సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌పై నిర్లక్ష్యం తగదు

నవతెలంగాణ - అడ్డగూడూరు



మండలంలోని ధర్మారం చెక్ డ్యామ్ పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా అధికారులు, గుత్తేదారులు చూస్తున్నారని రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మెన్ మందుల సామేలు మండిపడ్డారు. ఆయన శుక్రవారం బిక్కేరువాగులో మహాధర్నా కార్యక్రమంరైతులతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ : ధర్మారం చెక్ డ్యామ్ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేసారు. ఇరిగేషన్ అధికారులను ఈచెక్ డ్యాం పనులు నిర్లక్ష్యం పై వివరణకోరగా నాలుగైదు రోజుల్లో పనులు మొదలుచేపట్టి ఈ సంవత్సరం లో చెక్ డ్యాం పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకోండి

- ఎంపీపీ, వైస్ ఎంపీపీ

నవతెలంగాణ -రామన్నపేట

ఆరుకాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకోకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి అమ్ముకోవాలని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని స్థానిక ఎంపిపి జ్యోతి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ రైతులకు సూచించారు. శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని శోభనాద్రిపురం, లక్ష్మాపురం, కక్కిరేణి, రంగమ్మగూడెం, శోభనద్రిపురం, లక్ష్మాపురం, రామన్నపేట, ఇంద్రపాలానగరం, వెల్లంకి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ, వైస్ ఎంపీపీ ప్రారంభించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిపురం, జనంపల్లి, ఉత్తటూరు, ఇస్కిల్లా, దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఇంద్రపాలనగరం గ్రామాలలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, వైస్ చైర్మెన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం దారమల్ల రాంప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు రైతులు తత్తర్లు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం

షాద్ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కౌన్సిల్ ఫ్లో లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఎం స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో పట్టణంలో మొట్ట మొదటి ఎన్ఆర్ఎం స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని నయానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఎమ్ స్పోర్ట్స్ స్కూల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిల్లల్లో బాల్యం నుండే ఉన్న క్రీడా సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు క్రీడ పాఠశాలలు దోహదపడుతాయన్నారు.పిల్లల అభిరుచులను బట్టి తల్లిదండ్రులు క్రీడా పాఠశాల ల్లో చేర్పిస్తే క్రీడల్లో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధిస్తారన్నారు.పాఠశాల యాజమాన్యం క్రీడలతో పాటు విద్య కు కూడ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉత్తమ బోధన తో ఎన్ఆర్ఎమ్ స్కూల్ నిలిచిపోవాలన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ క్రీడా పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామచంద్రగౌడ్ మాట్లాడుతూ క్రీడా పాఠశాలల ఏర్పాటుతో క్రీడాకారులకు ప్రోత్సాహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ సీఐల పి.నాగ దుర్గాప్రసాద్, డాక్టర్లు కొత్తపల్లి సురేష్, డా పార్థసారథి, డా చైతన్య, స్పోర్ట్స్ స్కూల్ నిర్వాహకులు డైరెక్టర్ సయ్యద్ రఫీ, డైరెక్టర్ చంద్రవాస్ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని దెబ్బ తీస్తున్న బీజేపీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కేంద్రంలోని బీజేపీ మత సామరస్యాన్ని దెబ్బ తీస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం విమర్శించారు.మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను సర్పంచ్ షేక్ షరీఫుద్దీన్‌తో కలిసి ముస్లిములకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగయ్య, పేర్ల శ్రీధర్, మున్నా వెంకన్న, రౌతులింగారావు, చెరువు సత్యనారాయణ, పేర్ల మల్లయ్య, జానీ, పాషా, గౌస్, అబ్దుల్, ఖాశీం,మహబూబి, నాగుల్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభానికి ముస్తాబవుతున్న శ్రీసీతారామ, దుర్గా, మహేశ్వర ఆలయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని దూపహాడ్ గ్రామంలో కోటి రూపాయల దాతల సహకారంతో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్మించి తుది మెరుగులు దిద్దుకుంటున్న శ్రీశ్రీశ్రీ సీతారామ, దుర్గా, మహేశ్వర ఆలయం ప్రారంభించేందుకు, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు ముస్తాబవుతుంది.కాగా ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠకు మే 30, 31వ తేదీలలో అర్చకులు, వేద పండితులు ఖరారు చేయగా అందుకొరకు నియమ నిష్ఠలతో గడిపేందుకు గ్రామంలోని 21 మంది పురుషులు మాలలు ధరించి సందడి చేస్తున్నారు. మాలలు ధరించిన వారిలో మల్లెపల్లి రామయ్య, చెరుకుపల్లి శ్రీనివాస్, గుండు బ్రహ్మం, పిన్నమనేని ప్రవీణ్, సైదులు, సందీప్, పరమేష్, బిట్టు భాస్కరరావు, భరత్, అభినవ్, చిన్న జగన్నాథం, లోకేష్, గోవగాని సాయిలు, పబ్బతి కోటేశ్వరరావు, మసనం నిఖిల్, నరేష్, గోపాచారి, మణి వర్మ రుషిత్, ఫణి వర్మ ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మెయిన్‌రోడ్డు నందు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో రోడ్డు వెంట ప్రయాణం చేసేటటువంటి ప్రయాణికులకు ప్రజలకు దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైశ్య ఫెడరేషన్ వారిని అభినం దించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మొక్క పృథ్వీ, వంగవీటి సాయిబాబా, కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, వేల్పపాటి భాస్కర్,బెల్లంకొండ అమర్,ఉప్పలరామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

భవితకు వెలుగు కంటివెలుగు

ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ ఆకాంక్ష

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, భవితకు వెలుగు కంటి వెలుగు అని సర్పంచ్ భూక్యారాజ్యలక్ష్మీ నాగునాయక్ అన్నారు.శుక్రవారం మొగ్గయ్యగూడెంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అన్నారు. కంటి చూపు ఉంటేనే మన జీవితం ముందుకెళ్తుందని, అంధత్వంలేని తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు.కేసీఆర్ సారథ్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమపథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు.కంటి చూపు బాగుంటేనే మనం ఏ పని అయిన చేసుకోగలుగు తామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కంటి పరీక్షలు చేసుకోవాలంటే పట్టణాలకు వెళ్ళాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికికేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు.ఇంత గొప్ప పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోగ్యాంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించాలని మీ అందర్ని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, గ్రామ కార్యదర్శి చలమయ్య , మంజుల,ఉప్పలయ్య, వెంకటేశ్వర్‌రావు, వెంకట్రావు, ధర్మ మాధవరావు అంజయ్య,నాగమణి అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న 'కంటివెలుగు'

తుంగతుర్తి : పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నదని డీసీఎంఎస్ డైరెక్టర్,సింగిల్‌విండో చైర్మెన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం శుక్రవారం మండలపరిధిలోని కరివిరాల గ్రామంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాన్ని వైస్ఎంపీపీ మట్టపల్లిశ్రీశైలం యాదవ్, సర్పంచ్ వెలుగు వెంకన్న తో కలిసి ప్రారంభించారు.పరీక్షలు చేయించుకున్న వారికి కళ్లద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.కంటి వెలుగు కార్యక్రమం దేశానికే స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డాక్టర్ నాగునాయక్, డాక్టర్ ఉదయ ప్రణవి, వైద్య సిబ్బంది, హెచ్ఈఓ సముద్రాల సూరి, సోమన్న యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరబాబు, ఉపాధ్యాయుడు విప్లవకుమార్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, బీఆర్ఎస్ నాయకులు వెలుగు భాస్కర్, బోనగిరి కరుణాకర్, మోర రాజేందర్, బోనగిరి సురేందర్, వెలుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.



చివ్వెంలలో...

కోదాడరూరల్ : సామాన్యుడి ఇంటి వెలుగు శ్రీకరమే కంటి వెలుగు అని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.మండలపరిధిలోని రెడ్లకుంట గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ మల్లెలరాణి బ్రహ్మయ్య, సర్పంచ్ సాధినేని లీలా అప్పారావు,ఎంపీడీఓ విజయ శ్రీ,ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, నాయకులు మల్లెల పుల్లయ్య, అధికారులు,ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలంలోని గుండెపురి గ్రామపంచాయతీ కార్యాలయంలో రెండో విడత కంటివెలుగును ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాక రేణుక వెంకన్న,ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్,సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, క్యాంప్ డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజరు స్వరూపకుమారి పంచాయితీ కార్యదర్శి కేతిరెడ్డి మంగ, సరిత, ఝాన్సీ, రజిత, ఎల్లేష్ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక తెలంగాణ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మతసామరస్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్రం అని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.సూర్యాపేట మండలపరిధిలోని సోలిపేట గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి(సొంత ఖర్చులతో) రంజాన్ పండుగ సందర్భంగా తోఫాను ప్రతి ముస్లిం కుటుంబానికి తోఫాను అందజేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈదుల యాదగిరి, గ్రామ శాఖఅధ్యక్షులు మల్లికార్జున్, వార్డు సభ్యులు సుధాకర్, వెంకటరెడ్డి, పార్టీ నాయకులు పరమేష్, కుశలవారెడ్డి, సూర్యనారాయణ, రమేష్, శ్యాంసుందర్, సతీష్‌రెడ్డి, రాజశేఖర్, చంద్రమౌళి, వెంకన్న తదితరుల్లు పాల్గొన్నారు.



దాతల సహకారం మరువలేనిది

నవతెలంగాణ-తుంగతుర్తి

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని కరివిరాల కొత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుధాకర్‌పీవీసీ సహకారంతో వాటర్ ప్లాంట్, గ్రీన్ బోర్డ్స్, బీరువాలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు, సుధాకర్ పీవీసీ డైరెక్టర్ మీలా వాసుదేవ్ అందజేశారు. ఈ సందర్భంగా మారుమాల ప్రాంతాలలో సహాయ సహకారాలు అందించడమే గుణాత్మక విద్యకు దోహదం చేస్తుందన్నారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, ఉపాధ్యాయ బృందం సూర్యాపేట పీవీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, అనుముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమార్కుల నుండి భూమిని కాపాడాలి

నవతెలంగాణ-మోతె

గ్రామంలోల ఆక్రమార్కులు నుండి భూమిని కాపాడాలని గ్రామసర్పంచ్ నాగునాయక్, ఎంపీపీకి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామకంఠంలో సర్వేనెంబర్ 547లో 17.20ఎకరాలు దొరబండ పరిధిలో సర్వేనెంబర్ 545 విస్తీర్ణంలో 25 ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఉందన్నారు.కొంతమంది రైతులు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారన్నారు.భూమి చుట్టూ పల్లెప్రకృతివనం, వైకుంఠదామం, ఐకేపీ ఉందన్నారు.ఆ భూమిని అక్రమార్కులు ఆక్రమించుకోకుండా గ్రామపంచాయితీకి అప్పగించాలని కోరారు.

పాపయ్య మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రానికి చెందిన మాతంగి పాపయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా పాపయ్య భౌతికకాయానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు నివాళు లర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట బీజేపీ మండలఅధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు తూక్కని మన్మధరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చందా కృష్ణమూర్తి, బైరెడ్డివెంకటరెడ్డి, సోమిరెడ్డివీరారెడ్డి, జలగంలక్ష్మయ్య మేడి కృష్ణ, బీజేపీ యువమోర్చా నాయకులు పందిరి మాధవరెడ్డి, చిత్తలూరి మహేష్, పందిరి రాంగోపాల్‌రెడ్డి, బట్టిపల్లి వెంకన్న పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



పండ్ల వ్యాపారస్తులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని టౌన్ సీఐ ఆంజనేయులు అన్నారు.శుక్రవారం పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు, బీఆర్ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ ఆధ్వర్యంలో పట్టణానికి నూతన సీఐగా వచ్చిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రక్కన పండ్లు విక్రయించే వ్యాపారస్తులు అందరూ దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారని, వారి పట్ల పెద్ద మనస్సు చేసుకొని సహకరించాలని కోరారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తమ వ్యాపారాలను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బాబు, ఉపాధ్యక్షురాలు సలీమా, కోశాధికారి బషీర్,సలీం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు సమాన గౌరవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలనలో అన్ని మతాలకు, కులాలకు సమానమైన ఆదరణ లభిస్తుందని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని అమరవరం గ్రామంలో సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డితో కలిసి ముస్లిములకు రంజాన్ తోఫా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సర్వమత సమానత్వం చాటి చెప్పే విధంగా కేసీఆర్ పరిపాలన సాగుతుందన్నారు. బతుకమ్మ చీరలు, క్రిస్మస్ కానుకలు, రంజాన్ తోఫా అందించడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ ఉస్తేలా లింగారెడ్డి ,నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు, సాముల మట్టారెడ్డి, ఉస్తెల వరలక్ష్మీలింగారెడ్డి, సిద్ధం కవిత,నాగరాజు, కందుల సుధీర్‌రెడ్డి, మజీద్, ఎస్.కె.నలీం, ఖాశీం, సైదా పాల్గొన్నారు.



పాఠశాల దినోత్సవం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కుదభక్షపల్లి, వెంకెపల్లి గ్రామాలలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్నప్రాసన, పాఠశాల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆరు సంవత్సరాల నుండి చిన్నారుల పౌష్టికాహార నాణ్యత, పరిమాణం, పరిశుభ్రత, గురించి తల్లులకు అవగాహన కల్పించారు. పాఠశాల దినోత్సవం నిర్వహించి చిన్నపిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్ షో, ప్రీ స్కూల్ అసెస్మెంట్ కార్డ్స్, ప్రీస్కూల్ మెటీరియల్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. చిన్నారుల చేత తల్లుల సమక్షంలో కథలు, ఆట పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విఘ్నేశ్వరి, విజయ, సుగుణ, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గంలోని పేద ముస్లిం కుటుంబాలకు గురువారం స్థానిక సాయి శివ గార్డెన్‌లో రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శంకర నాయక్, కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆదివాసి కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. నియోజకవర్గం లో 500 మంది పేద కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రమావత్ జగన్ లాలు, కేతావత్ బిల్యా నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నేనావత్ ప్రవళిక కిషన్ నాయక్, ఈద్గా కమిటీ చైర్మెన్ అజీజ్, అబ్దుల్ షమీ, ఇమ్రాన్, శ్రీధర్ నాయక్, ఖ జా, సలీం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యతకు ఇఫ్తార్ ప్రతిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ముస్లింల పవిత్ర పండగ రంజాన్‌లో సర్వమత సారం వెల్లి విరుస్తోందని, సామరస్యతకు ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తాయని నందికొండ 3వ వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ అన్నారు. రంజాన్ పండగను పురస్కరించుకుని శుక్రవారం ఆవార్డులో ముస్లిం మహిళలకు ఆమె ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం వార్డులోని పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫాతో పాటు 500 రూపాయల నగదును అందజేశారు. తదనంతరం ముస్లిం మహిళ సోదరీమణులు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నందికొండ ముస్లిం మైనార్టీ మహిళా అధ్యక్షురాలు ఫాహీమా, ఫర్హిన్, ఆస్మా సుల్తానా, ఆశ, రజియా, సాల్మ ఖతిజా, నజీమా బేగం, సనా బేగం, దిల్షా, నవరత్న కుమారి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నాగమణి సేవలు వెలకట్టలేనివి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో పశు వైద్యాధికారిణిగా కీర్తిశేషులు డాక్టర్ నాగమణి అజ్మీర చేసిన సేవలు వెలకట్టలేనివని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ యాదగిరి అన్నారు. శుక్రవారం డాక్టర్ నాగమణి అజ్మీర రెండవ వర్ధంతి సందర్భంగా భర్త డాక్టర్ కేశవ్ అజ్మీరా తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు హాజరై డాక్టర్ నాగమణి అజ్మీర చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు వెంకటరెడ్డి, రాజ కొండ రెడ్డి ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం వద్ద చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-నకిరేకల్

శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం వద్ద శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కేంద్రం వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేలా బీజేపీ వల్లాల గ్రామ శక్తి కేంద్రం ఇన్‌చార్జి మాధగోని మురళి తన సొంత ఖర్చులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రం ఏర్పాటు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.


నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని వడ్డెర బస్తీకి చెందిన ఓర్సు వెంకన్న ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబానికి టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఉచితంగా అందజేసిన 50 కేజీల బియ్యాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, గోగు శ్రీరాములు, గోగు ఎల్లయ్య, వంటెపాక సతీష్, దైద సురేష్, జానీ, పందిరి సతీష్, శ్రవణ్, పట్టేటి వెంకటేష్ పాల్గొన్నారు.

దారిచూపేది కంటి వెలుగు

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం ద్వారా అంధత్వరహిత తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్నామని తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కంటి వెలుగు పథకంలో మంజూరు అయిన కంటి అద్దాలను ఆయన లబ్దిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా గుత్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. కంటి వెలుగు పథకాన్ని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ గొప్ప పథకమని కొనియాడరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్‌లు, ఆశ వర్కర్లు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పొలగొని స్వామి, కంచర్ల జన్నారెడ్డి, ఉయ్యాల నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు తరగని సిరులు అందించే అక్షయ తృతీయ

నవతెలంగాణ-నల్లగొండ



భారతదేశంలో హిందువులందరూ జరుపుకునే పండుగ, ఈ రోజుని అదృష్టానికి, విజయానికి, భవిష్యత్తులో వచ్చే ఆనందాలకి గుర్తుగా జరుపుకుంటారు. వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడవ రోజున అక్షయ తృతీయ జరుపుకుంటారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఏప్రిల్-మే నెలల మధ్య కాలంలో జరుపుకుంటారు. ఈ సంవత్సరం అక్షయ తృతీయ ఈనెల 22న వచ్చింది.

అక్షయ తృతీయ అంటే ఏంటి..?

అక్షయ అంటే తరగనిది అని అర్థం. పురాణాల్లో అక్షయపాత్ర గురించి విని ఉంటాం. ఈ పాత్ర కలిగిన వారి ఇంటికి ఎంతమంది అతిథులు వచ్చినా కావాల్సినంత ఆహారాన్ని ఇస్తుందని పురాణాలు చెబుతున్నాయి. శ్రీమహాలక్ష్మీ అమ్మవారు అన్ని ఐశ్వర్యాలకు అధినేత్రి. ఆమె అనుగ్రహం ఉంటే చాలు జీవితంలో ఏ లోటు ఉండదు. అందుకనే లక్ష్మీదేవి కటాక్షం కోసం అక్షయ తృతీయ పర్వదినాన పూజలు నిర్వహిస్తారు. వైశాఖమాసంలో తదియనాడు వచ్చే పర్వదినాన్ని పవిత్రమైనదిగా భావిస్తారు. త్రేతాయుగం ఈ రోజునే ప్రారంభం కావడంతో అంత విశిష్టత ఏర్పడింది.

అక్షయ తృతీయనాడు బంగారం ఎందుకు కొనాలి..?

అక్షయ తృతీయ వచ్చిందంటే హిందువులు పెద్ద ఎత్తున బంగారం కొనేందుకు ఉత్సాహం చూపిస్తుంటారు. పేద, ధనిక అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకంగా బంగారం కొనాలని ప్రయత్నిస్తుంటారు. ఈ రోజున బంగారం మీద ప్రత్యేకమైన డిస్కౌంట్లు కూడా ఉంటాయి. అంతలా అక్షయ తృతీయనాడు బంగారం కొనాలని అనుకోవడం వెనుక కొన్ని ప్రత్యేకమైన కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనది అక్షయ తృతీయ అనే పేరు. అక్షయ అంటే క్షయం లేనిది అని అర్థం. అంటే ఎన్నటికీ తరగనిది, చిరకాలం ఉండేది అని అర్థం. సంస్కృతం ప్రకారం అక్షయ అంటే శ్రేయస్సు, ఆనందం, విజయం అని అర్థం. తృతీయ అంటే వైశాఖ మాసంలో మూడవ రోజు అని, చంద్రుని మూడవ దశ అని అర్థం.

పూజా శుభ ముహూర్తాలు ఇవే..

అక్షయ తృతీయనాడు ఏ కార్యం తలపెట్టినా అది విజయవంతం అవుతుందని, ఎన్నటికీ నిలిచిపోతుందని నమ్ముతారు. అందుకే ఇవాళ విలువైన వస్తువులు, ముఖ్యంగా బంగారం కొనుగోలు చేస్తుంటారు. బంగారాన్ని మించిన సంపద మరొకటి లేదు కాబట్టి...అక్షయ తృతీయ నాడు బంగారం కొంటే కుబేరుడు తమ సంపదను రక్షిస్తాడని నమ్ముతారు. మహాలక్ష్మీ అమ్మవారిని శ్రీమహావిష్ణువు వివాహం చేసుకున్న రోజు కూడా ఈ రోజే. క్షీరసాగర మధనం తర్వాత విష్ణువు లక్ష్మీదేవిని వివాహం చేసుకున్నారు. ఈ రోజున లక్ష్మీదేవిని బంగారంతో అలంకరించి పూజిస్తే సిరిసంపదలు కలుగుతాయని నమ్ముతారు. ఇలా చేయడం వల్ల విశేష ప్రయోజనాలు లభిస్తాయి. జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు తొలిగిపోతాయి. ఈ పవిత్రమైన రోజున ఏదైనా ప్రవహించే నదిలో పుణ్యస్నానమాచరించి దానధర్మాలు చేయడం వల్ల సుఖసంతోషాలు, ఐశ్వర్యం పెరుగుతాయి. బార్లీని, ఒక నిండుకుండను దానం చేయడం వల్ల ఉత్తమ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాన్ని తిప్పికొట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. పాదయాత్రలో భాగంగా ఆరవ రోజు శుక్రవారం దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో ప్రారంభించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పునర విభజన చట్టం 2014లో వెనుకబడిన తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు పరచని బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. అనంతరం పాతలావత్ తండా, ఎల్లారెడ్డి భావి, ఇదంపల్లి, జిల్ల పల్లి ,లక్ష్య తండా, కోమటి తండా, విద్యా తండా, కె సి య తండా, దాడి తండా, మంగ్యా తండా, కర్నాటి పల్లి , జరుపుల తండా, గొట్టుముక్కుల, గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, బి.వెంకటరమణ, ఎండి. మైనద్దీన్, తూమ్ బుచ్చిరెడ్డి, ఎస్.కనకాచారి, వెంకటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి


నవతెలంగాణ-డిండి

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక గ్రామ సర్పంచ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతినాయక్ అన్నారు. శుక్రవారం డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పసునూరి అర్జునయ్య, వైద్య సిబ్బంది, వార్డ్ సభ్యురాలు చిన్ని, కోబిఅప్షన్ శాంతి, ఎస్ఎంసి చైర్మన్ శ్రీరాములు, ఎఎన్ఎం చంద్రకళ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.
పోటో వాడుకోగలరు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తా

దూదిపాల శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా కృషి చేస్తానని మండల అభివృద్ధి ప్రదాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని కొలముంతల్ పహాడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంచినీటి సమస్య ఉన్న ప్రాంతంలో తన స్వంత నిధులతో మంచినీటి బోరు బావిని ఏర్పాటు చేసి నీటిని అందిస్తానన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా అధికారులతో మాట్లాడి ఆ సమస్య తలెత్తకుండా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రామవత్ రాణిరాజు, చేపూరి కార్తిక్, ఖదీర్, సేవ, నాగేంద్ర, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాసులు తేమ శాతం తక్కువగా వచ్చినా కొనుగోలు చేయడం లేదని శుక్రవారం రైతులు ఆందోళనకు దిగారు. నాంపల్లి- హైదరాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ధాన్యాన్ని రైతులు కల్లాల వద్ద ఎండ పోసుకొని, తాలు, రాళ్లు, పెల్లలు లేకుండా తీసుకుని రావాలని షరతులు పెడుతున్నారని రైతులు ఆరోపించారు. నాంపల్లి తహసీల్దార్ ఆంజనేయులు, సబ్ ఇన్స్పెక్టర్ రావుల నాగరాజు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో కలిసి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. వరి ధాన్యం నాణ్యత లేకుండా మార్కెట్‌కు తెచ్చి అమ్మితే మిల్లర్లు వచ్చిన లారీల లోడ్లను దిగుమతి చేసుకోవడం లేదని, ధాన్యంలో కోత విధించే అవకాశం ఉందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర రావాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

మెళ్ళవాయి మల్లయ్య (వడ్డేపల్లి)

గత నెలలో కురిసిన వడగండ్ల వాన వలన వరి చేలు దెబ్బతిని వడ్లు తాలుగా మారినాయి. వరి చేలు దెబ్బతిన్న రైతులను గుర్తించి ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా వడ్లు కొనుగోలు చేయడంలో కూడా రైతులను అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తాలూ శాతం ఎక్కువగా ఉన్నది అనే అభ్యంతరం చెప్పకుండా వడ్లు కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. అయినా అందరూ రైతుల ధాన్యంలో తాలు ఎక్కువగా లేదు. ఒకరిద్దరు రైతుల ధాన్యం నాణ్యతగా లేకపోతే అందరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఆపడం సమంజసం కాదు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల పరిధిలోని కుక్కడం గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి మండలం బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మోషన్ అలీ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మారుతి వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాములు గౌడ్, ఎంపీపీ ముఖ్య సలహాదారులు పోకల రాజు, వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు, డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ప్రతిఘటిద్దాం - రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

దేశంలో మత కల్లోలను సృష్టించి లౌకిక తత్వాన్ని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మనువాదాన్ని ప్రతిఘటించి రాజ్యాంగాన్ని రక్షించుకుందామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకైప్రిల్ 28న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎసీఆర్ ఫంక్షన్ హాల్, బోయవాడలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు జరిగే పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీ రామోకు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చెరుకు పెద్దలు మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న కొప్పు శ్రవణ్ దండు రవి పనసనబోయిన సైదులు ,పంగ బిక్షం భగవంతరెడ్డి రామచంద్ర నాగచారి తదితరులు పాల్గొన్నారు

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న హాస్పిటల్‌కు నోటీసులు

నవతెలంగాణ-నల్లగొండ

ప్రభుత్వ ఆదేశాలను విస్మరించి మధ్యవర్తి సహకారంతో గర్భంలోనే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కిన నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న శ్రీ విజయేందర్‌రెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిపై సఖి సెంటర్ ప్రతినిధి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, డీఎంహెచ్వోకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత ఐదు రోజుల క్రిందట వన్ టౌన్ సీఐ రౌతు గోపి, తన సిబ్బందితో ఆస్పత్రిని పరిశీలించి నిర్వాహకులు కత్తి కనకాలరెడ్డి, మధ్యవర్తి ఆర్ఎంపీ డాక్టర్ బొల్లెపల్లి హనుమంతు, యజమాని కుమారుడు కత్తి విజయేందర్‌రెడ్డిలపై కేసు నమోదు చేశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో యజమాని కుమారుడు విజయేందర్ రెడ్డి పరారీలో ఉండగా, నిర్వాకులు కత్తి కనకాలరెడ్డి, బొల్లెపల్లి హనుమంతును వన్ టౌన్ సీఐ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయంపై డీఎంహెచ్వో కొండలరావు ఆస్పత్రికి నోటీసులు అందజేశారు.

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

నవతెలంగాణ-నల్లగొండ

ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో జాయింట్ కలెక్టర్ భాస్కరరావు, అధికారులు రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం కొన్ని రైస్ మిల్లుల యజమానులు, అనవసర పేచీలు పెడుతుండటంతో.. అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఉన్నతాధికారులకు సూచించారు. రైస్ మిల్లులకు ఏ ఇబ్బంది వచ్చినా తాను వారికి అండగా ఉంటానని రైతులను మాత్రం ఎలాంటి ఇబ్బందుల గురి చేయకుండ మిల్లర్లు సహకరించాలని కోరారు. వర్షాలు వచ్చే అవకాశం ఉండటంతో కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే కాంటాలు పెట్టించి మిల్లర్లకు పంపాలని ఆదేశించారు. ఇందుకు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు, అదనంగా లారీలు పెట్టి వెంటనే కల్లాల నుండి, ధాన్యాన్ని, తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పిడి డిఆర్డిఓ కాళిందిని, డిఎం నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

22 నుండి వేసవి శిక్షణ శిబిరాలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా గురుకులాలలో చదివి విద్యార్థులకు విద్యార్థులలో నైపుణ్య పెంచే దిశగా ఈనెల 22 నుండి మే 6వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆర్సిఓ. లక్ష్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండమల్లపల్లిలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో, అదేవిధంగా పెద్దవూరలోని బాలుర పాఠశాలలో, మిర్యాలగూడ లోని బాలుర పాఠశాలలో, దామచర్ల లోని బాలికల పాఠశాలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు శిక్షణ పొందాలని తెలిపారు.

పోలీస్ శాఖ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నల్లగొండ

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని జిల్లా యస్.పి గారి ఆధ్వరయంలో పోలీస్ శాఖలో పని చేస్తున్న ముస్లిం సిబ్బందికి జిల్లా కేంద్రంలోని పోలీస్ ఆడిటోరియం నందు శుక్రవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఇ ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా యస్.పి పాల్గొని మాట్లాడుతూ పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరీ, సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ ఎస్పీ కె.అర్.కె ప్రసాద రావు, డియస్పి లు నరసింహ రెడ్డి, నాగేశ్వర రావు, వెంకటగిరి, సిఐ లు,ఆర్.ఐలు యస్.ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య పోలీస్ ముస్లిం సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలో మజీద్ వద్ద బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మత పెద్దలు యండి షర్ఫొద్దీన్, టిప్పు సుల్తాన్, చంద్ పాషా, ఆలంపల్లి ఆనంద్, తిప్పని వెంకట్ రెడ్డి, బెల్లి సత్తయ్య, సంగేమ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

షాది ఖానాకు రూ.కోటి మంజూరు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో షాది ఖానా నిర్మాణానికి రూ. కోటి మంజూరు జీవో కాపీని ముఖ్యమంత్రి కేసీఆర్ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు అందజేశారు. షాదీఖాన నిర్మాణానికి నిధులిచ్చిన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే చిరుమర్తి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పూర్తికి నిధులు మంజూరు చేయాలని, త్వరగా మే నెలలో ట్రయల్ రన్ వేసేలా అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను కేసీఆర్‌కు వివరించానని, ఆ సమస్యల పరిష్కారానికి అధిక నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సుముకుత చూపినట్లు ఎమ్మెల్యే చిరుమర్తి తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్‌కు పట్టని ఫార్మా కంపెని పోరాటం

- **బీజేపీ, బీఆర్ఎస్ దిష్టిబొమ్మలను దహనం చేసుకున్నారు**

నవతెలంగాణ-మునుగోడు





పచ్చని పల్లెల్లో వ్యర్థ రసాయనాలను వెదజల్లే ఫార్మా కంపెనీలు పాగా వేసేందుకు ఓ పక్క సాపకింది నీరుల ప్రయత్నాలు చేస్తుంటే మరో పక్క పార్టీలకు అతీతంగా మునుగోడు నియోజకవర్గంలో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయకుండా అడ్డుకోవాలని నియోజకవర్గంలోని అఖిల పక్షాల నాయకులు, ప్రజాపతినిధులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఫార్మా కంపెనీల విషవాయువులతో అవస్థలు పడుతున్న ఆ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుంటే శుక్రవారం నుండి అఖిలపక్ష ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షకు పిలుపునివ్వగా దీక్షలో పాల్గొనాల్సిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల తీరు కూసే గాడిది పోయి మెసే గాడిదిని చెడగొట్టిన చందంగా మారి ఇరు ప్రభుత్వాల దిష్టిబొమ్మలను పోటాపోటీగా దహనం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటనతో గత నెల రోజులుగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రల ఫలితం బూడిదలో పోసిన పన్నీరుల తయారైందన్న ఆందోళన మొదలైంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కిష్టాపురం గ్రామపంచాయతీ ఆవరణంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ఒకపక్క కొనసాగుతున్నంగానే దీక్షకు పక్కనే బీజేపీ నాయకులు మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడంతో బీఆర్ఎస్ నాయకులు ప్రధానమంత్రి మోడీ, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. దీంతో ఫార్మా కంపెనీ అనుమతుల రద్దు కోసం పోటీపడి పోరాటం చేస్తామని అన్ని పార్టీల నాయకులు ఏకమైన కొన్ని కార్యక్రమాలకి పిలుపునివ్వగా మొదటి దశలోనే ఇలాంటి సంఘటనలు జరగడంతో పోరాటం సాగడం కష్టమేనని పలువురు చర్చించుకుంటున్నారు. రాజకీయ నాయకులు ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసేంతవరకు రాజకీయాలకు అతీతంగా పోరాటాలు నిర్వహించాలని అఖిలపక్షాల నాయకులు ఉద్యమాలు చేపట్టాలని మునుగోడు మండల ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దళారుల మాటలు నమ్మి మోసపోవొద్దు

నవతెలంగాణ-చింతపల్లి



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతు బంధావుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ లింగంపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి తెలంగాణాలో పెద్ద పీట

బతుకమ్మ,రంజాన్,క్రిష్మస్ లను అధికారికంగా జరిపేది తెలంగాణలో నేమత సామరస్యానికి తెలంగాణా పెట్టింది పేరు అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న తోఫాను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-నిడమనూరు



కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నట్లు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జంగాలగూడెంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులనూ, ముకుందా పురం గ్రామంలో కార్పొరేట్ షోషల్ రెస్పాన్సిబిలిటి ద్వారా చేపట్టినా అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తరువాత విద్యావ్యవస్థ పటిష్టంగా మారిందన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముకుందాపురం గ్రామానికీ చెందిన పటాన్ చెరువు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డిని ఈ సంధర్భంగా శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న దుస్తులను ముస్లింలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ ఛైర్మెన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ బొల్లం జయమ్మ, జడ్పీటీసీ నందికొండ రమేశ్వరి, సీనియర్ నాయకులు చేకూరి హన్మంత్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య , నిడమానూర్ మార్కెట్ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల విద్యాధికారి బాలు నాయక్, మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, నిడమానూర్ మార్కెట్ వైస్ ఛైర్మన్ మెరుగు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావుల ఆశయాల సాధనకు కృషి

నవతెలంగాణ-చింతపల్లి



అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమని భావించటం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుడికి 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని నిర్మించిందని అన్నారు.దేశంలో 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన సీఎం కేసీఆర్ అని ఆయన అన్నారు.వలస ఆపిన దళితబంధు.. దళిత కుటుంబాల్లో సరికొత్త కాంతులు వేలాగడం జరిగింది అని ఆయన అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు రూపం కేసీఆర్ అని ఆయన అన్నారు.భవిష్యత్తు తరాలకు బాబాసాహెబ్ మహోన్నత్వాన్ని చాటేలా ఏర్పాటు అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా ప్రొఫెసర్ కాశీం, జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ దండేటికార్ లలితబాయి మోహన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,బిఆర్ఎస్ నాయకులు దండేటికార్ ప్రసాద్,పూల యాదయ్య,ముద్దం కృష్ణయ్య,అండేకార్ అశోక్,అండేకార్ వెంకటేష్, కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవరోజు వీఓఏల సమ్మె

నవతెలంగాణ-చండూర్

చండూరు మండల ఐకేపీ, వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె శుక్రవారం ఐదవవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశంగౌడ్, ఆ సంఘం అధ్యక్షులు పి యాదగిరి, మానుక అహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంత గోని శశికళ, జక్కలి యాదమ్మ,, ఇడెం పుష్ప కుమారి, మాదగొని అరుణ, పాల్వాయి లక్ష్మి,సుగుణ, జట్టి పద్మ, డోఞాల కరుణ, నారపాక నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో కొనసాగుతున్న వీఓఏల సమ్మెకు సీపీఐ(ఎం) మండల కమిటీ మద్దతు తెలిపింది.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జటంగి సైదులు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కుర్ర శివ నాయక్, ముది మాణిక్యం, మాజీ ఎంపీటీసీ సర్వయ్య, బైరం కొండలు, బైరం లింగయ్య, బాలకృష్ణ, వీఓఏలు కుర్ర నాగ నాయక్, విష్ణు, రవి నాయక్, జ్యోతి, పుష్ప, భవాని ,నర్మదా, లలిత తదితరులు పాల్గొన్నారు.